# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 156 | బుధవారం 03 -06 -2025 | పేజీలు : 12 | వెల - 3


# నేడు క్యాబినెట్ సమావేశం

## కూటమి ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ



రాష్ట్ర క్యాబినెట్ సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో జరగనుంది. అమరావతి నిర్మాణం, రెండో దశకు అవసరమైన 44 వేల ఎకరాల భూసేకరణ అంశంపై చర్చ జరగనుంది. అమరావతిలో నిర్మించే జీఏడీ టవర్ టెండర్లకు, హెచ్‌వోడీ భవనాల 4 టవర్లకు, అమరావతిలో 5 వేల ఎకరాల్లో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలపనుంది.

# ప్రజా విజయానికి ఏడాది

- అక్రమ కేసులకు ఫుల్‌స్టాప్
- నెలకొన్న రాజకీయ సుస్థిరత
- భూ ఆక్రమణలకు అడ్డుకట్ట
- నామినేటెడ్ పదవుల్లోనూ
- జిల్లాకు పెద్దపీట



2లో

# బీఎస్ఎఫ్ జవాను భూ సమస్యను 24 గంటల్లో పరిష్కరించాం

- బీఎస్ఎఫ్ జవాను భూ సమస్యపై మంత్రి లోకేశ్ తక్షణ స్పందన
- 24 గంటల్లోనే శ్రీ సత్యసాయి జిల్లా జవానుకు ఊరట
- వైసీపీ నేత కబ్జా చేసిన రెండెకరాల భూమికి విముక్తి
- సెల్ఫీ వీడియో ద్వారా జవాను ఆవేదన, రంగంలోకి దిగిన అధికారులు
- సర్వే చేసి, పోలీసుల సమక్షంలో హద్దులు నిర్ణయించి సమస్య పరిష్కారం



2లో

# జగన్ రెడ్డీ.. ఖబడ్దార్

- మంత్రి సవిత హెచ్చరిక
- సీఎం చంద్రబాబుపై నోరుజారితే తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరిక
- నైతికంగా పతనమైన నాయకుడు జగన్...
- రౌడీ షీటర్లకు పరామర్శతో అరాచకాలకు ప్రోత్సాహమిచ్చినట్లే...
- 5 ఏళ్ల అసమర్థ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం
- దళితులను ఏనాడూ పట్టించుకోలేదు...
- ఉనికి కోసమే కుల, శవ రాజకీయాలు
- జగన్ పై మంత్రి సవిత విసుర్లు...
- కూటమి ప్రభుత్వం అన్ని హామీలూ నెరవేర్చేస్తోంది...
- పథకాల అమలుపై చర్చకు సిద్ధమా : మంత్రి సవిత సవాల్

2లో



# జగన్ 2.0 వెర్షన్ మొదలైంది

- మాజీ సీఎం జగన్‌పై టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రస్థాయిలో విమర్శలు
- తెనాలిలో పోలీసులపై దాడి చేసిన వారిని జగన్ పరామర్శించడంపై ఆగ్రహం
- జగన్ 2.0 వెర్షన్ అంటూ, అరాచకవాదులకు మద్దతిస్తున్నారని ఆరోపణ



# భారీ వర్షాలు..

## సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి



అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం

- కూటమి ఘన విజయానికి ఏడాది
- వైసీపీని 'ఛీ'కొట్టిన ప్రజలు
- జిల్లాలో అన్ని స్థానాలూ కైవసం
- అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్న ప్రభుత్వం

2లో

రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన ముగిసి నేటికి (బుధవారం) ఏడాది అవుతుంది. ఐదేళ్ల విధ్వంసాన్ని స ృష్టించిన జగన్ సర్కారుకు గత ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తిరుగులేని విజయాన్ని అందించారు. దీంతో రాష్ట్రంలో వికాశ పాలన ప్రారంభమైంది. 2024 జూన్ 4న ఓట్ల లెక్కింపు జరిగింది. జిల్లాలో కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. ఎనిమిది అసెంబ్లీ స్థానాలతో పాటు శ్రీకాకుళం పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇఛ్ఛాపురం నుంచి బెందాళం అశోక్, పలాస నుంచి గౌతు శిరీష, శ్రీకాకుళం గొండు శంకర్, పాతపట్నం మామిడి గోవిందరావు, టెక్కలి కింజరాపు అచ్చెన్నాయుడు, నరసన్నపేట బగ్గు రమణమూర్తి గెలుపొందగా, ఎచ్చెర్ల నుంచి నడుకుదిటి ఈశ్వరరావు(బీజేపీ) గెలుపొందారు. శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మూడో దఫా పోటీచేసి లక్షలాది ఓట్ల మెజార్టీతో కింజరాపు రామ్మోహన్‌నాయుడు గెలుపొందారు. దీంతో కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకోగా, వైసీపీ నాయకులు తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారు. రాష్ట్ర మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడుకు, కేంద్ర మంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు అవకాశం లభించింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు నరకం చూశారు. జగన్ సర్కారు అభివ ృద్ధిని పూర్తిగా గాలికొదిలేసింది. ఒకపక్క అరాచకాలు.. మరోపక్క సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తూ పోస్టింగులు.. మంత్రులుగా ఉన్నవారు, స్పీకర్‌గా ఉన్నవారు



# ప్రజా విజయానికి ఏడాది

కూటమికి ప్రజలిచ్చిన విజయానికి బుధవారంతో ఏడాది పూర్తవుతుంది. 'వైనాట్ 175' అంటూ నాడు అధికారంలో ఉన్న వైసీపీ నినాదాన్ని ప్రజలు తిప్పికొట్టారు. కూటమికి లభించిన విజయంలో ఉమ్మడి జిల్లా ప్రజల పాత్ర గణనీయమైంది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడింది ఇదే రోజు. ఆ ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు, జిల్లాతో సంబంధం ఉన్న రెండు పార్లమెంట్ స్థానాల్లో టీడీపీకి విజయం లభించింది. దీంతో ఆ గెలుపును, తదనంతర రాజకీయ పోకడలను ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని దర్శి, ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్వల్ప ఆధిక్యంతో వైసీపీ అభ్యర్థులు గెలుపొందగా మిగిలిన అన్ని స్థానాలనూ టీడీపీ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. తదనంతరం ఉమ్మడి జిల్లాకు కూటమి ప్రభుత్వం కూడా ప్రాధాన్యమిచ్చి రెండు మంత్రి పదవులతోపాటు కొన్ని కార్పొరేషన్ పదవులను, కిందిస్థాయిలో పలు వురికి నామినేటెడ్ పోస్టులను ఇచ్చి రాజకీయంగా సముచిత గౌరవాన్ని అందించింది.

**ఇటు సఫలం.. అటు విఫలం..** గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల ఎంపిక నుంచి ఎన్నికల వరకూ తెలుగుదేశం పార్టీ అనుసరిం చిన విధానం విజయవంతమైంది. వైసీపీ అనుసరించిన వ్యూహం విఫలమైంది. జిల్లాలో ఒకట్రెండు మినహా మిగిలిన అన్ని స్థానాల్లో అప్పటికే ప్రజలతో మమేకమై పనిచేస్తున్న అభ్యర్థులను టీడీపీ రంగంలోకి దింపింది. ఆ పార్టీ యంత్రాగాన్ని సమష్టిగా ముందుకు నడపడంలో సఫలీకృతమైంది. వైసీపీ అధినేత జగన్ విధానాలతో ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిన మాగుంట శ్రీనివాసులరెడ్డిలాంటి వారిని కూడా అక్కున చేర్చుకుంది. ప్రజా సంబంధాలు ఉన్నా నాయకులను దూరం చేసుకోవడంతోపాటు అభ్యర్థుల ఎంపికలో వైసీపీ అనుసరించిన బదిలీల బంతాట కూడా ఆ పార్టీకి శాపంగా మారింది. వీటికి తోడు గత వైసీపీ ప్రభుత్వంలో కొనసాగిన ప్రజా వ్యతిరేక విధానాలు, ఇతర అంశాలపై ప్రజల్లో పెల్లుబికిన అసంతృప్తి టీడీపీ విజయానికి భారీగా దోహదపడ్డాయి.

**ప్రశాంత వాతావరణం**

ఎన్నికల ఫలితాల అనంతరం పరిస్థితులను సమీక్షిస్తే రాజకీయంగా జిల్లాలో ప్రశాంత వాతావరణానికి ప్రస్తుత అధికార తెలుగుదేశం పార్టీ నాంది పలికిందని చెప్పవచ్చు. గత ప్రభుత్వంలో అనుసరించిన కక్షసాధింపు చర్యలకు టీడీపీ పాలకులు దాదాపుగా దూరంగా ఉన్నారు. ఉదాహరణకు మొత్తం వ్యాపారవర్గాల వారిని గత ప్రభుత్వం ఇబ్బందుల పాల్జేసిన విషయం తెలిసిందే. టీడీపీలో ఉన్న నాయకుల వ్యాపారాలు మూత వేయించడంతోపాటు కిందిస్థాయి వరకు పరిశ్రమ అనుబంధ వ్యాపారులను భారీగా ఇబ్బందులకు గురిచేశారు. వీటితో పాటు కిందిస్థాయిలో ప్రత్యర్థి పక్షంలో ఉన్న నాయకుల ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే ప్రయత్నం ముమ్మరంగా జరిగాయి. జిల్లా,నియోజకవర్గ, గ్రామ, స్థాయి వరకు రాజకీయాన్ని దౌర్జన్యంగా శాసించే చర్యలు ముమ్మరంగా జరిగాయి. అక్రమ కేసులు మితిమీరిన విషయం తెలిసిందే. ఇంకో వైపు భూఆక్రమణలు విచ్చలవిడిగా సాగాయి. మార్కాపురం డివిజన్‌లో భూ ఆక్రమణల విషయంలో 14మందికిపైగా ఉద్యోగులు సస్పెండ్ కావడం, ఒంగోలులో జరిగిన భూఆక్రమణపై దర్యాప్తునకు సిట్‌ను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి రావడం అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఇలాంటి అన్ని వ్యవహారాలు అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో జరిగిన విషయం జగమెరిగిన సత్యం. అయితే గత ఏడాదిలో ప్రస్తుత టీడీపీ పాలకుల పరిస్థితి పరిశీలిస్తే అలాంటి అరాచకాలకు పుల్‌స్టాప్ పడింది. గతంలో సామాన్యుడు ఇసుక కూడా దొరక్క విలవిల్లాడితే ప్రస్తుతం ఆ మాటే లేకుండా పాలన సాగుతుంది.

**రాజకీయ సుస్థిరత**

జిల్లాలో రాజకీయంగా స్థిరత్వ పరిస్థితులు నెలకొన్నాయి. మఖ్యంగా టీడీపీ జిల్లాలోనే ఆ పార్టీ నాయకత్వాన్ని ఐక్యంగా ముందుకు తీసుకువెళ్లడంలో సఫలీకృతమైంది. అధినాయకుల సూచనలకనుగుణంగా జిల్లా నాయకులు కూడా నడుచుకో గలుగుతున్నారు. ఫలితంగానే పదవుల కేటాయింపుల్లో అలకలు, లుకలుకలు కనిపించలేదు. గతంలో ఎప్పుడూ లేని విధంగా జిల్లాలో ఇద్దరికి మంత్రి పదవుల దక్కాయి, కూటమిలోని మూడు పార్టీల నుంచి ఆగురుగురికి కార్పొరేషన్ పదవులు దక్కాయి. ఇక డైరెక్టర్ పదవులైతే కోకొల్లలు. ఈ పదవులు పంపిణీలో చిన్నపాటి అసంతృప్తులు గానీ, అలకలు గానీ బయటపడలేదంటే కూటమిలో రాజకీయ సుస్థిరత ఎలా బలపడిందో అర్థం చేసుకోసుకోవచ్చు. అలాగే ఫిరాయింపులకు కూడా పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడం విశేషం. వైసీపీలోని కొందరు మాజీలు కూటమి వైపు చూసిన ప్రధానంగా టీడీపీ చాలామందికి అవకాశం ఇవ్వలేదు. మాజీ మంత్రి బాలినేనిని మాత్రం జనసేన చేర్చుకోగా, పరిస్థితి అయితే ఇంకా కుదుటపడలేదు. కార్పొరేషన్, మునిసిపాలిటీల్లో అభివృద్ధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ పాగా వేసింది.

**కొన్ని విషయాల్లో...** కాగా అక్రమ కేసులు, దౌర్జన్యాలు, ఆక్రమణలు లాంటి చర్యలకు పులిస్టాప్ పెట్టిన కొన్ని అంశాల్లో టీడీపీ ప్రజాప్రతినిధుల్లో ఎక్కువమంది విమర్శలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నిర్దిష్ట విధానాలతో ముందుకు సాగడం వలన ఇసుక విధానంలో ప్రజా ప్రతినిధుల జోక్యం తగ్గిందని చెప్పవచ్చు. అయితే గ్రావెల్, రేషన్ బియ్యంలాంటి విషయాల్లో కొందరిపై విమర్శలు వచ్చాయి. లిక్కర్ విధానాన్ని మార్చిన ప్రభుత్వం చర్యలకు మద్యంప్రియులు జేజేలు పలుకుతున్నారు. అయితే వ్యాపారంలో ఉమ్మడి జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

# విధ్వంసం అంతమై.. వికాసం ఆరంభమై..

సైతం తమ పరిధిదాటి అభ్యంతర వ్యాఖ్యలు.. ఆపై అక్రమ అరెస్టులు చేస్తూ ప్రశాంతంగా ఉండే శ్రీకాకుళం జిల్లాను కూడా రాజకీయంగా కలుషితం చేసేశారు. వైసీపీ పాలనలో శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు అత్యంత దారుణంగా ఉండేది. అప్పట్లో శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఆమదాలవలస నుంచి స్పీకర్ తమ్మినేని సీతారాం ఉన్నా ఈ రోడ్డుపై కనీసం దృష్టి సారించలేదు.

**ఐదేళ్లూ నరకం..** అదే వారి ఓటమికి కారణమైందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. జగన్ పాలనలో అసంఘటిత రంగ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇసుక లభ్యంకాక నిర్మాణరంగం కుదేలైంది. పనులు లేక భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులకు గురయ్యారు. వృద్ధులు, వితంతువుల సామాజిక పింఛన్‌ను రూ.వెయ్యి పెంచేందుకు ఏకంగా ఐదేళ్ల సమయం జగన్ తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఒకే దఫా వెయ్యి రూపాయలు పెంచింది. ఇసుకపై వైసీపీ విధించిన నిబంధనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎత్తేశారు. ఉచితంగా ఇసుకను అందిస్తున్నారు. వేల కోట్ల రూపాయలతో జిల్లా అంతటా రోడ్లు పనులు పూర్తి చేశారు. ఈ ఏడాదిలోనే అటు మూలపేట పోర్టు పనులు పూర్తికానుండటం.. ఆపై వంశధార ప్రాజెక్టు, ఆఫ్‌షోర్ ప్రాజెక్టు పట్టాలెక్కడం.. కొత్తగా ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదన.. స్థల పరిశీలన.. మత్స్యకారులకు భృతి ఏకంగా రూ. 20వేలు ఇలా అన్నిరకాల సంక్షేమ కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం దూసుకుపోతుంది.

# బీఎస్ఎఫ్ జవాను భూ సమస్యను 24 గంటల్లో పరిష్కరించాం:

శ్రీ సత్యసాయి జిల్లా, అమరాపురం మండలం, ఉదుకూరు గ్రామానికి చెందిన డి. నరసింహమూర్తి ప్రస్తుతం జమ్మూకశ్మీర్‌లో బీఎస్ఎఫ్ జవానుగా దేశ సేవలో ఉన్నారు. ఆయన సతీమణి తల్లిదండ్రులకు చెందిన రెండెకరాల భూమి అమరాపురం మండలం కె.శివరం గ్రామంలో ఉంది. అయితే, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేసిన నాగరాజు అనే వ్యక్తి, తన రాజకీయ పలుకుబడిని అడ్డుపెట్టుకుని ఈ భూమిని అక్రమంగా కబ్జా చేశారని నరసింహమూర్తి ఆరోపించారు. సరిహద్దుల్లో ఉంటూ తన కుటుంబానికి న్యాయం చేయలేకపోతున్నాననే ఆవేదనతో, ఆయన జమ్మూకశ్మీర్ నుంచే ఓ సెల్ఫీ వీడియో ద్వారా తన గోడును వెళ్లబోసుకున్నారు. తనకు న్యాయం చేయాలని, తన భూమిని తనకు ఇప్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

**మంత్రి లోకేశ్ చొరవ... చకచకా కదిలిన అధికారులు** ఈ సెల్ఫీ వీడియో మంత్రి నారా లోకేశ్ దృష్టికి రావడంతో ఆయన తక్షణమే స్పందించారు. దేశం కోసం ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సైనికుడికి అన్యాయం జరగడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో స్వయంగా మాట్లాడి, భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, జవాను కుటుంబానికి న్యాయం చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఉరుకులు పరుగుల మీద రంగంలోకి దిగింది. అమరాపురం తహశీల్దార్, స్థానిక పోలీసు అధికారులు కె.శివరం గ్రామానికి చేరుకుని, వివాదాస్పద భూమిని క్షుణ?ంగా సర్వే చేశారు. రికార్డులను పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించుకున్నారు. అనంతరం, పోలీసుల సమక్షంలో భూమికి హద్దులు ఏర్పాటు చేసి, జవాన్ నరసింహమూర్తి కుటుంబానికి ఆ భూమిని అప్పగించారు. దీంతో, గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ భూ వివాదానికి కేవలం 24 గంటల్లోనే శాశ్వత పరిష్కారం లభించింది.

**సైనికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: మంత్రి లోకేశ్** ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "దేశ రక్షణలో నిరంతరం శ్రమిస్తున్న మన సైనికుల సంక్షేమానికి, వారి కుటుంబాల రక్షణకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతున్న జవాను తన భూమి కోసం ఆవేదన చెందాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం. నరసింహమూర్తి ఆవేదన నా దృష్టికి వచ్చిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి, 24 గంటల్లో సమస్యను పరిష్కరించాం. సైనికులకు ఎలాంటి సమస్య తలెత్తినా, మా ప్రభుత్వం తక్షణమే స్పందించి అండగా నిలుస్తుంది" అని పునరుద్ఘాటించారు.

# జగన్ రెడ్డీ... ఖబడ్దార్

**అమరావతి :చీఫ్ బ్యూరో జూన్ 3 పల్లె వెలుగు** నీతి, నిజాయితీకి నిలువెత్తురూపమైన సీఎం చంద్రబాబునాయుడు గురించి నోటికొచ్చిన మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతాం... ఖబడ్దార్ జగర్ రెడ్డి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత హెచ్చరించారు. రౌడీ షీటర్లకు, గంజాయి గ్యాంగ్ కు పరామర్శ చేసి నైతికంగా పతనమైన రాజకీయ నాయకుడివని మండిపడ్డారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు జగన్ రెడ్డి రాజ్యాంగం, చట్టం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు సైతం జగన్ రెడ్డి మాటలను విని నవ్వుకుంటున్నారన్నారు. అయిదేళ్ల పాలనలో నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలంటూ అన్ని వర్గాలనూ జగన్ మోసం చేశారన్నారు. దళితులను అన్ని విధాలా అన్యాయం చేశారన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారన్నారు. 2014-19లో అమలు చేసిన 27 పథకాలను, దళిత యువతకు స్వయం ఉపాధి పథకాలను నిలిపేశారని మండిపడ్డారు. జగన్ పాలనలో గతంలో ఎన్నడూ లేనంతగా దళితులపై దాడులు జరిగాయన్నారు. దళిత మహిళలపై అఘాయిత్యాలు సైతం చోటుచేసుకున్నాయన్నారు. ఇన్ని జరిగినా ఏనాడూ దళితులను పరామర్శించిన పాపాన జగన్ పోలేదన్నారు. మాస్క్ అడిగిన పాపానికి దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్ ను మానసికంగా హింసించి చంపారన్నారు. దళిత డ్రైవర్ ను డోర్ డెలవరీ చేసిన ఘనత కూడా వైసీపీ నాయకుడిదేనన్నారు. జగన్ కు కుల, శవ రాజకీయాలు చేయడం అలవాటైపోయిందని, అందుకే ఆయనను ప్రజలు పక్కనబెట్టారని అన్నారు. దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. జగన్ పరామర్శించిన వారి దాడిలో గాయపడిన కానిస్టేబుల్ కూడా దళితుడేనన్నారు. ఆయననెందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. అయిదేళ్లలో ఎంతమంది దళితులను జగన్ రెడ్డి పరామర్శించాడో చర్చించడానికి సిద్ధమా..? అని మంత్రి సవిత సవాల్ విసిరారు.

**అరాచకాలకు జగన్ ప్రోత్సాహం** జగన్ రౌడీ షీటర్‌లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే అని మంత్రి సవిత తెలిపారు. జగన్ పరామర్శించిన చేబ్రోలు జాన్ విక్టర్‌పై 9, నవీన్ అలియాస్ కిల్లర్‌పై 11, దోమ రాకేష్‌పై 8 కేసులు ఉన్నాయన్నారు. అటువంటి క్రిమినల్స్ ను పరామర్శించడం జగన్ కే చెల్లిందన్నారు. తండ్రి శవాన్ని పక్కనబెట్టుకుని, కుర్చీ కోసం పాకూలాడరన్నారు. బాబాయిపై గొడ్డలిపోటు వేసి, నారా వారి రక్త చరిత్ర అంటూ తప్పుడు కథనాన్ని ప్రచురించి, సానుభూతి రాజకీయాలు చేశాడన్నారు. అన్నమయ్య జిల్లాలో డ్యాం కొట్టుకుపోయి 42 మంది చనిపోతే ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా..? అని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో జగన్ ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవు పలికారు. వైఎస్ వివేకా హత్య కేసులో ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు.

**ఖబడ్దార్ జగన్...**

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం సీఎం చంద్రబాబు అని, ఆయన ఇష్టారాజ్యంగా నోరుజారి మాట్లాడితే సరైన గుణపాఠం చెబుతామని...ఖబడ్దార్ జగన్ అని మంత్రి సవిత హెచ్చిరించారు. సీఎం చంద్రబాబును అక్రమ కేసులతో అరెస్టు చేసినప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఎటువంటి వచ్చిన స్పందన వచ్చిందో తెలియదా..? జగన్ అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదన్నారు. రౌడీ షీటర్లను పరామర్శిస్తూ... కుల రాజకీయాలకు తెరతీయడం సరికాదన్నారు. జగన్ ఒక రంగుల రెడ్డి అని.. ఆయనవి చీప్ పాలిటిక్స్ అంటూ విరుచుకుపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు శ్రమిస్తున్నారన్నారు. జగన్ హయాంలో జే ట్యాక్స్ చెల్లించలేక కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయన్నారు.

**నువ్వే వెన్నుపోటుదారుడివి...** ప్రజలను, తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచిందని జగనేనని మంత్రి సవిత మండిపడ్డారు. ఆయనో వెన్నుపోటుదారుడని అన్నారు. జగన్ అసమర్థ పాలన కారణంగానే వైసీపీకి ప్రజలను 11 సీట్లు పరిమితం చేశారన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని, కూటమి ప్రభుత్వానికి సంపూర? మెజార్టీ ఇచ్చారని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం పాలన సాగుతోందని, చట్టం తనపని తాను చేసుకుంటోందని తెలిపారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టంలేదని, అదే సమయంలో తప్పు చేస్తే శిక్షించకూడదా..? అని ప్రశ్నించారు. వైసీపీ అయిదేళ్ల పాలనలో రైతుల సాగు చేసే పంటల కంటే, గంజాయి పంటే ఎక్కువ సాగైందన్నారు. బాబాయ్ కుటుంబాన్ని, అయిదేళ్ల అసమర్థ పాలనలో నష్టపోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాలను పరామర్శించాలని మంత్రి సవిత హితవు పలికారు.

**హామీల అమలుపై చర్చకు సిద్ధమా..?** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 నెలల కాలంలోనే ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చుతోంని మంత్రి సవిత తెలిపారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ నిర్వహిస్తున్నామని, జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిట్ యాక్టు రద్దు చేశామని తెలిపారు. రాష్ట్రంలో రహదారులు నిర్మిస్తున్నామన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేల పెన్షన్లు పెంచామన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ లో మినహా మరే రాష్ట్రంలోనూ రూ.4 వేల పెన్షన్ ఇవ్వడంలేదన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నామన్నారు. లక్ష మంది మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ అందజేసి, కుట్టుమిషన్లు అందజేస్తున్నామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా లక్షల కోట్ల విలువైన పరిశ్రమలను సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ తీసుకొస్తున్నారన్నారు. మరో 10 రోజుల్లో కడపలో స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించనున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని, కొద్ది రోజుల్లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేస్తామన్నారు. వచ్చే ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కూడా కల్పించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఎన్నికల హామీల అమలుపై సిద్ధమా..? అని జగన్ ను మంత్రి సవిత సవాల్ విసిరారు. రైతులను జగన్ ఎలా మోసం చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు.

# జగన్ 2.0 వెర్షన్ మొదలైంది

మాజీ సీఎం జగన్ తీరుపై, ఆయన తెనాలి పర్యటనపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో అరాచక శక్తులకు, దోపిడీ దొంగలకు, గంజాయి ముఠాలకు జగన్ మద్దతు ఇస్తున్నారనేలా ఆయన ప్రవర్తన ఉందని ఆరోపించారు. ఇది జగన్ 2.0 వెర్షన్ అని, ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయనలో అసహనం పెరిగిపోయిందని విమర్శించారు. తెనాలిలో పోలీసు కానిస్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తులను జగన్ పరామర్శించడాన్ని ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రంగా తప్పుపట్టారు. "పోలీసులు తప్పు చేసి ఉంటే విచారణ కోరవచ్చు, అంతేకానీ నేర చరిత్ర ఉన్నవారిని, పోలీసులపై దాడి చేసిన వారిని మహాత్మా గాంధీ వారసుల్లా చిత్రీకరిస్తూ జగన్ సర్టిఫికెట్ ఇవ్వడం దారుణం" అని అన్నారు. "మా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య స్ఫూర్తితో వ్యవహరిస్తున్నారు కాబట్టే, జగన్ మా ప్రభుత్వం కల్పించిన పోలీసుల రక్షణతోనే పర్యటనలు చేస్తున్నారు. కానీ, మళ్లీ అదే పోలీసులను ఆయన తిట్టడం విడ్డూరంగా ఉంది" అని వ్యాఖ్యానించారు. బీసీ వర్గానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్‌పై, దళిత మహిళ అయిన ఆయన భార్యపై దాడి చేసిన వారిని పరామర్శించినందుకు జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జూన్ 4వ తేదీన వచ్చిన ఎన్నికల ఫలితాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెలుగులు తెచ్చిన రోజని, నరకాసుర పాలన పోయి చల్లని చంద్రన్న పాలన వచ్చిన రోజని ధూళిపాళ్ల అభివరి?ంచారు. "ఐదేళ్ల పాటు ప్రజలను వెన్నుపోటు పొడిచిన జగన్‌కు, ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పారు. 164 సీట్లతో కూటమిని గెలిపించారు. కానీ జగన్ అధికారం కోల్పోయాననే అసహనంతో, ప్రజలు ఇచ్చిన తీర్పును వెన్నుపోటు దినంగా అభివరి?ంచడం దారుణం. ఓటమిని స్వీకరించలేని స్థితిలో ఆయన ఉన్నారు. ప్రజలందరినీ వెన్నుపోటుదారులు అనడం ఆయన అహంకారానికి నిదర్శనం" అని మండిపడ్డారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో 'క్రిమినలైజేషన్ ఆఫ్ పోలీస్' జరిగిందని ధూళిపాళ్ల ఆరోపించారు. "వారి పాలనను వ్యతిరేకించిన వారిపై సీఐడీ కేసులు, టీడీపీ కోసం పనిచేసే వారిపై ఏసీబీ కేసులు పెట్టారు. అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు బనాయించారు. కొల్లు రవీంద్ర లాంటి వారిని సంబంధం లేని కేసుల్లో ఇరికించారు. పేదల బియ్యాన్ని దొంగతనం చేసిన వారు దొరలయ్యారు.



పీఎస్ఆర్ ఆంజనేయులు, ధనుంజయ రెడ్డి వంటి అధికారులు నేరాల్లో భాగస్వాములై జైళ్లకు వెళ్లారు. ఇప్పుడు మా ప్రభుత్వం అధికారులను ప్రజల కోసం, రాష్ట్రం కోసం పనిచేయమని చెబుతోంది" అని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ధూళిపాళ్ల నరేంద్ర స్పష్టం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉంటేనే పరిశ్రమలు వస్తాయి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశాం. చట్టాన్ని అతిక్రమించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు" అని హెచ్చరించారు. జగన్ ఇప్పటికైనా తన నడవడిక మార్చుకోవాలని, లేకపోతే ప్రజలు ఆ 11 సీట్లు కూడా లేకుండా చేస్తారని అన్నారు. "పోలీసులు తప్పు చేశారో లేదో న్యాయస్థానాలు నిర?యిస్తాయి, జగన్ కాదు" అని నరేంద్ర వ్యాఖ్యానించారు.

# భారీ వర్షాలు.. సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృషా?రావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర?న్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బదిలీల వేళ పదోన్నతులా?

సాధారణ బదిలీల ప్రక్రియ జరుగుతుండగా జిల్లా వైద్యఆరోగ్యశాఖలో హఠాత్తుగా పదోన్నతుల కౌన్సెలింగ్‌కు తెరతీయడం పలు సందేహాలకు, వివాదానికి దారితీస్తోంది. గ్రామ/వార్డు సచివాలయాల్లో గ్రేడ్%--%3 ఏఎన్ఎంలకు ఎంపీహెచ్ఏ (ఫిమేల్)గా పదోన్నతులు కల్పించడానికి బుధవారం ఏలూరు డీఎంహెచ్‌వో కార్యాలయంలో కౌన్సెలింగ్‌కు ఏర్పాట్లు చేశారు. బదిలీల ప్రక్రియను నీరుగార్చేలా ఆయా బదిలీ స్థానాలను ఆశించే సీనియర్ రెగ్యులర్ ఏఎన్ఎంలకు నష్టం కలిగేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖవర్గాలు వ్యవహరిస్తున్నాయని వైద్య ఉద్యోగులు మండి పడుతున్నారు.

ఉద్యోగుల బదిలీల వేళ ముందుగానే పదోన్నతులను ఇవ్వడంవల్ల ఏళ్లతరబడి పనిచేస్తున్నవారంతా మారుమూల ప్రాంతా లకే పరిమితమవుతారని, దీనివల్ల తమకు అన్యాయమే జరుగుతుందని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం పదోన్నతి కౌన్సెలింగ్ ఏర్పాట్లు చేయడంతో అడ్డుకునేందుకు పలువురు ఉద్యోగులు ప్రయత్నాలు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం వైద్య ఆరోగ్యశాఖలో అన్ని కేడర్ల ఉద్యోగులకు బదిలీలను రెండు వారాల్లోగా పూర్తిచేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. బదిలీలకు ముందే పదో న్నతులు ఇవ్వాలని ఎక్కడా నిర్దేశించలేదని వైద్య ఉద్యోగులు చెబుతున్నారు. ముందుగానే పదోన్నతులిస్తే అందుబాటులోవున్న మంచిస్థానాలను తాము కోల్పోతా మని ఆందోళన చెందుతున్నారు. తమకు న్యాయం చేయాలంటూ జిల్లా ఉన్నతాధికారులు, రాష్ట్ర అధికారు లను అభ్యర్థించినా అరణ్యరోదనే అవుతోందని వాపోతు న్నారు. పంచాయితీరాజ్‌శాఖలో నియమితులై ఇపుడు ఎంపీహెచ్ఏ (ఫిమేల్) పదోన్నతితో వైద్య ఆరోగ్య శాఖలోకి రెగ్యులర్ ఉద్యోగులుగా ప్రవేశిస్తున్న ఏఎన్ ఎంలపై తమకు అగౌరవం లేదని, దశాబ్దాల తరబడి రెగ్యులర్ ఏఎన్ఎంలుగా మారుమూల ప్రాంతాల్లో రీడిప్లాయ్‌మెంట్ (వర్క్ అడ్జస్ట్‌మెంట్) కింద పని చేస్తున్నవారికి తొలుత బదిలీలు కల్పించాలన అడుగుతు న్నామని చెబుతున్నారు. ఏలూరు డీఎంహెచ్‌వో కార్యాల యంలో బుధవారం నిర్వహించ తలపెట్టిన పదోన్నతి కౌన్సెలింగ్‌ను అడ్డుకునేందుకు కొందరు వైద్యఉద్యోగులు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం.

# బాబోయ్! కుక్కలు!

## కుక్కల ఇంజక్షన్లకే బడ్జెట్లో సగం శాతం లబోదిబోమంటున్న బాధితులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 3 :** ఇందు గలవు అందు లేవన్న సందేహము వలదు ఏ సందు చూసిన ప్రస్తుతం కుక్కల మయమే నంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది నెలల కాలం నుండి గ్రామాలలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పాతవారు కొత్తవారు అన్న మమకారం లేకుండా మాటు వేసి మరి దాడి చేసి వ్యక్తులను గాయపరుస్తూ ఉన్నాయి. బండి ఆత్మకూరు మండలంలో పార్నపల్లె ఏ కోడూరు, కడమల కాలువ, సంత జూటూరు, గ్రామాలతో పాటు అనేక గ్రామాలలో కుక్కలు బెడద అధికమైపోయిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బండి ఆత్మకూరు మండలంలో బండి ఆత్మకూర్ తో పాటు నారాయణపురం గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నెలకు 25 నుండి 30 దాకా కుక్కల దాడి కేసులే నమోదు అవుతున్నాయి. గ్రామాలలో ఉన్న చికెన్ సెంటర్ ల వద్ద కుక్కలు తిష్ట వేసుకొని అక్కడ పడే మాంసమ్ ముక్కలకు అలవాటు పడ్డాయి. చికెన్ సెంటర్ల నిర్వహణ లేని సమయంలో రక్త మాంసాలకు అలవాటు పడి ఆకలి కొన్న కుక్కలు మనుషులపై దాడి చేసి కండలు ఊడొచ్చే విధంగా కొరికి పడేస్తున్నాయి. కుక్కలు ఏ విధంగా ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నప్పటికీ పంచాయతీ అధికారులు మాత్రం ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇందుకు ప్రధాన కారణం జీవహింస నివారణ చట్టం పంచాయతీ శాఖ అధికారులను బెదరగొడుతూ ఉంది జీవహింస నివారణ ( శునకాల జనన నియంత్రణ ) చట్టం 2023 ప్రకారం వీధి సునకాలను చంపడం హింసించడం నేరం కాగా జీవో హింసను అరికట్టాలని సహాయప డాలని జంతువులకు హింస కలగకుండా చూడాలని చట్టంలో రూపొందించారు. ఈ కారణంగా గ్రామాలలో కుక్కల బెడదను నివారించేందుకు పంచాయతీ అధికారులు సైతం బెదిరిపోతున్నారు గ్రామాలలో



జనాభాను పెంచుకోవాలని ఓవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతూ ఉండగా జనాభా మాట దేవుడెరుగు కానీ కుక్కల జనాభా మాత్రం గ్రామాలలో రోజురోజుకు పెరిగిపోతూ ఉంది. ఏ సందులో చూసిన కుప్పలు తెప్పలుగా కుక్కలు పుట్టుకొస్తున్నాయి. రాత్రిపూట సమయాల్లో అయితే ప్రజలు బయటికి రావాలంటేనే భయపడి బెంబేలెత్తిపోతున్నారు. గ్రామాలలో కుక్కలు అభివృద్ధి చెందకుండా వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు. అయితే జంతువుల జీవహింస చట్టానికి భయపడి పంచాయతీ అధికారులు ఈ విషయంలో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నారు. ప్రభుత్వాలు జీవహింస చట్టాలు చేయడం సబబే అయినప్పటికీ మరి కుక్కలు ఈ విధంగా దాడి చేస్తే సమాధానం ఎవరు చెబుతారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రజలకు మాత్రల కొనుగోలు కోసమై బడ్జెట్ ను ప్రభుత్వం కేటాయిస్తూ ఉండగా సగం శాతం కుక్కల ఇంజక్షన్ల కోసమే వైద్యశాఖ అధికారులు ఖర్చు పెడుతూ ఉన్నారు. ఒక్కొక్క వాయిల్ ను ఇరువురి పేషెంట్లకు వినియోగిస్తూ ఉన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రులలో కుక్కలకు సంబంధించిన ఇంజక్షన్లు అందుబాటులో ఉండటంతో ప్రజలకు ఇంజక్షన్లకు ఖర్చు చేసే విషయం మాత్రం తప్పుతూ ఉంది. అయితే కుక్కల విషయంలో ఎవరు ఏమి చేయలేరా అంటూ ప్రజలు సందేహం వ్యక్తం చేస్తూ ఉండటం సర్వసాధారణంగా మారింది. కుక్కలతో కరిపించుకోండి! ఆసుపత్రికి వచ్చి ఇంజక్షన్లు వేయించుకొని వెళుతూ ఉండండి అనేలా పరిస్థితులు నెలకొంటూ ఉండటం విచారించదగ్గ విషయం. ఈ విషయంలో ప్రభుత్వం ఉన్నతాధికారులు ఆలోచించి గ్రామాలలో కుక్కల బెడదను నివారించాలని ప్రజలు కోరుకుంటున్నారు

## మహానంది క్షేత్రంలో హైకోర్టు జడ్జి పూజలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి హరిహరనాథశర్మ మంగళవారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవాళ్ళను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన, తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 65 సంవత్సరాలు దాటిన వృద్దులకు మరియు వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి నిత్యావసర సరుకుల పంపిణీ.





### 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి.ఫరూక్,నంద్యాల జిల్లా ప్రాధన కార్యదర్శి ఎన్ ఎం డి.ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాలతో మంగళవారం ఉదయం వై.యస్.ఆర్ నగర్ మరియు నందమూరి నగర్ నందు గల చౌక ధరల దుకాణాల ద్వారా వృద్దులకు,వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి నిత్యావసర సరుకులను 38వ వార్డు టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పంపిణీ చేశారు. ఈ సందరరేగా 38వ వార్డు టిడిపి ఇన్చార్జి తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రజలకు చక్కని పరిపాలన అందించేందుకు కృషి చేస్తుందన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారానే నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వం నిర?యం తీసుకున్నదని అన్నారు ఈ నిర?యం మేరకు జూన్ 1వ తేదీ నుండి వినియోగదారులకు చౌక దుకాణాల వద్ద బియ్యం, చక్కెర,గోధుమలు తదితర సరుకులు పంపిణీ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వృద్దులకు వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,మల్లాపురం చిన్న రాముడు,రత్నం శెట్టి, రమణ,ధనుజయుడు తదితర నాయకులు, వై.యస్.ఆర్ నగర్ మరియు నందమూరి నగర్ కాలనీ వాసులు మరియు కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలం డ్యామ్కు చేరుకున్న సైంటిస్టుల బృందం



**శ్రీశైలం ప్రాజెక్ట్ పల్లెవెలుగు ప్రతినిధి** సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (%జబ్రూ=హా%) సైంటిస్టుల బృందం సభ్యులు మంగళవారం ఉదయం శ్రీశైలం డ్యామ్ వద్దకు చేరుకున్నారు. డ్యామ్ ఫ్లంజ్ పూల్పై మూడు రోజులపాటు సర్వే చేయనున్నారు. గత నెల 20న వారు డ్యామ్ భద్రతకు సంబంధించి పలు అంశాలపై అధ్యయనం చేసిన విషయం తెలిసిందే. మరోసారి పూర్తిస్థాయిలో అధ్యయనం చేయనున్నారు.

## నిరుపేదలకు బాసట సీఎం రిలీఫ్ ఫండ్

### ఎమ్మెల్యే బుడ్డా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 3 :** నిరుపేదలకు బాసటగా సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో నియోజకవర్గానికి చెందిన 24 మంది కారణాలతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన 16 లక్షల 45,960 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు . ఈ సందరరేగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి చికిత్స చేయించుకున్న తర్వాత అనంతర సాయం కోసం బాధితులకు ప్రభుత్వము ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హత ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ ను అందిస్తున్నామని అన్నారు. ఈ సందరరేగా చెక్కులు అందుకున్న బాధితులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

## ఆశా డే సందర్భంగా యోగా శిక్షణ




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 3 :** ఆశా డే సందరరేగా బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బందికి మంగళవారం యోగ శిక్షకులు శిక్షణ ఇచ్చారు. ఈ సందరరేగా యోగా చేయడం వల్ల ఏర్పడే ఫలితాల గురించి శిక్షకులు నాగేశ్వరరావు చరితలు వివరించారు. పలు ఆసనాలను పిల్లలతో సిబ్బందితో ప్రత్యక్షంగా చేయించారు. చక్రాసనం చేయటం వల్ల మణికట్లు బలంగా ఉంటాయని పక్షవాతం రాకుండా ఉంటుందని వెన్నెముక బుజ కండరాలు బలపడడం జరుగుతుందని ఊబగాయం తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. యోగ నిద్ర ద్వారా మనసు ప్రశాంతతతో పాటు అంతర్ముఖం కావడానికి ఉంటుందని వృత్తిని కూడా తగ్గిస్తుందని అన్నారు. ధనురాసనం వల్ల పొట్ట తగ్గుతుందని షుగరు అదుపులో ఉంటుందని అన్నారు. మలబద్ధకాన్ని కూడా నివారించడం జరుగుతుందని అన్నారు. నిత్యం యోగా చేయటం వల్ల ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండటంతో పాటు వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. యోగ ఆవశ్యకత బలం భంగిమను మెరుగుపరుస్తుందని ఏకాగ్రతను పెంచడంతోపాటు మానసిక స్పష్టతను కలిగిస్తుందని శిక్షకులు నాగేశ్వరరావు చరితలు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నాగరాజు సబితతో పాటు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు




## బి. నాగిరెడ్డి పల్లె లో ఉపాధి కూలికి పాముకాటు.

### తీవ్ర అస్వస్థత.





**రుద్రవరం.జూన్ 03 పల్లె వెలుగు :** రుద్రవరం మండలం లోని బి. నాగిరెడ్డి పల్లె లో ఉపాధి హామీ పనులు చేస్తుండగా ఉపాధి కూలీ పాముకాటుకు గురయ్యాడు. గ్రామస్తుల వివరాల మేరకు మంగళవారం బి. నాగిరెడ్డి పల్లె గ్రామ సమీపంలో ఉపాధి పనులు చేస్తుండగా ఓబులేసు అనే ఉపాధి కూలికి పాము కాటు వేసినదన్నారు. పాము కాటు విషంతో తీవ్ర అస్వస్థకు గురయ్యాడు అన్నారు. వెంటనే తోటి కూలీలు అతన్ని చికిత్స నిమిత్తము రుద్రవరంలోని ఆయుర్వేద వైద్యుడు దగ్గరకు తీసుకువెళ్లి చికిత్స చేయించారన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను ఆర్డీవో పరిశీలన




**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో జూన్ 7వ తేదీన జరిగే యోగాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, తహశీల్దార్ రమాదేవి పరిశీలించారు. మంగళవారం క్షేత్ర పరిధిలో పార్కింగ్ స్థలం, ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. డివిజన్ స్థాయిలో అధికారులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డి, ఆలయ అధికారులు, రెవిన్యూ సిబ్బంది,పాల్గొన్నారు.

## శ్రీశైలం డ్యామ్ వద్ద మోరాయిస్తున్న కేబుల్ వే







**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్..** శ్రీశైలం డ్యామ్ వద్ద కేబుల్ వే మొరాయించటంతో సైంటిస్టుల ఫ్లంజ్ పూల్ సర్వేకీ కొంత ఆటంకం ఎదురైంది. ముందుగా సైంటిస్టుల బృందం జలాశయంలో సర్వే చేపట్టేందుకు బోటును డ్యామ్ వెనక నుంచి ముందు భాగానికి కేబుల్ వే ద్వారా చేర్చారు. తర్వాత సర్వేకు సంబంధించిన మెటీరియల్ తరలించేందుకు అన్ని సిద్ధం చేసిన కేబుల్ వే సాంకేతిక లోపం తలెత్తడంతో పరిష్కార మార్గంలో నిమగ్నమైన సిబ్బంది

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.సిపిఐ





**మహానంది, పల్లె వెలుగు** ప్రభుత్వ భూముల్లో పేదల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు, సిపిఐ నాయకులు బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. మంగళవారం మహానందిలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఇళ్ల స్థలాల అర్జీదారులతో మండల సీపీఐ కార్యదర్శి ఆర్.సామెల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న పేదలకు మూడు సెంట్ల ప్రకారం, పట్టణాల్లో ఉన్న వారికి రెండు సెంట్ల ప్రకారం ఇళ్ల స్థలాల కేటాయించాలన్నారు . ఇంటి నిర్మాణాల కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలన్నారు. అక్రమార్కులు ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసి అనుభవిస్తున్నప్పటికీ, అలాంటి వారి పైన ఎలాంటి చర్యలు రెవెన్యూ అధికారులు తీసుకోకపోవడం దారుణమన్నారు. అధికారంలోకి రాకముందు కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇంటి నివేషణ స్థలాలు లేకపోవడం వల్ల బడుగు బలహీన పేద వర్గాలకు చిన్న కుటుంబాలు ఎన్నో రకాల ఎక్కట్లకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకోసం ప్రతి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఇంటి స్థలాల అర్జీదారులతో ధర్నాలు చేపట్టి నివేదికలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా పేదల సంక్షేమాన్ని ద ృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామ వీఆర్వోలకు స్థలాల గుర్తింపు కోసం తక్షణ న్యాయానికి ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మిద్దె రాజేశ్వరయ్య, బొట్టు వెంకటేశ్వర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల గ్రామంలో ధర్నా

### ఇళ్ల స్థలాల పై ప్రభుత్వ వైఖరి వీడకపోతే రాష్టవ్యాప్తంగా ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతాం

### కొలిమిగుండ్ల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఎమ్మార్వో కి వినతిపత్రం ఇస్తూ జరిగిన ధర్నా కార్యక్రమంలో కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఐ



**కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్ )ప్రతినిధి:**– భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చే పట్టుతున్నటువంటి కార్యక్రమాన్ని కొలిమిగుండ్ల మండల సిపిఐ కార్యదర్శి బోయ సూర్యనారాయణ, ఏఐటియుసి మండల కార్యదర్శి వడ్డే మహేష్, కమ్యూనిస్టు పార్టీ సూర్యనారాయణ సిపిఐ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగినది. వివరాల్లోకి వెళితే అర్హులైన పేద ప్రజలకు గ్రామాలలో నివసించే వారికి మూడు సెంట్లు, పట్టణాలలో నిర్వహించే వారికి రెండు సెంట్లు ఇండ్ల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగినది. అంతేకాకుండా ఎన్నికల హామీలలో ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీ పథకాన్ని రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగినది. అంతేకాకుండా ఇల్లు కట్టుకోవడానికి స్తోమత లేని పేద ప్రజలకు ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇవ్వడం, లేకపోతే ఐదు లక్షల రూపాయలు ఇంటి ఖర్చు నిమిత్తం ఇవ్వవలసినదిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నవారు సిపిఐ పార్టీ సూర్యనారాయణ, ఏఐటియుసి కార్యదర్శి వడ్డే మహేష్, ఆశా వర్కర్ లక్ష్మీదేవి, ఆటో యూనియన్ సహాయ కార్యదర్శి కంబగిరి స్వామి, అధ్యక్షులు నాగేంద్ర, రాజు, యూనియన్ సభ్యులు లక్ష్మీనారాయణ, దేవా, నరేష్, కిషోర్, రాము, శివ, బువ్వమ్మ, దస్తగిరి, ముస్కీమ్, కుమార్ తదితర ఆటో యూనియన్, హమాలి వర్కర్లు పాల్గొనడం జరిగినది.

## నంద్యాల జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా జరుగుతున్న గోవా కేంద్రాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా కేంద్రంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కి జిల్లా ఎస్పీ కి మరియు నంద్యాల మున్సిపల్ కమిషనర్ గారికి నంద్యాల జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా జరుగుతున్న గోవధ కేంద్రాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. మరియు ఏదైతే గోవధ నిషేధ చట్టాలు అమలు చేసి యావత్ హిందూ సమాజం యొక్క మనోభావాలను కాపాడవలసిందిగా విన్నవించుకోవడం జరిగింది. ఎవరైతే ఈ యొక్క గోవధ చట్టాలకు వ్యతిరేకంగా గోవదలను నిర్వహిస్తున్న వారిని గుర్తించి వారిని బైండోవర్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి, నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు కర్నూలు బసవరాజు,పబ్బతి వెంకట నాగేశ్వరరెడ్డి, బద్రి శెట్టి రవికుమార్,కాత సుదర్శన్ రెడ్డి,సల్ల రమేష్,ఇమ్మడి వెంకట రామక ృష?డు,మోహన్ ప ృధ్వీరాజ్,%ు% శివ,ప్రతాప్ మరియు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.




## ఏపీజీబీ బ్యాంకు నందు అకౌంట్ తెరవండి బీమా సౌకర్యం పొందండి



**దొర్నిపాడు జూన్ 3 పల్లె వెలుగు న్యూస్** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు అకౌంట్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకం కింద భీమా సౌకర్యం పొందేందుకు అవకాశం కలదని గోస్పాడు ఏపీజీబీ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు ,మంగళవారం దొర్నిపాడు మండలంలోని గుండు పాపల గ్రామంలో మేనేజర్ చంద్రశేఖర్ అధ్యక్షతన ఖాతాదారుల సమావేశం నిర్వహించారు ,ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన మంగలి హరిబాబు భార్య వెంకటలక్ష్మికి లక్ష రూపాయల ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కును అందజేసినట్లు ఆయన తెలిపారు, బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా అతి తక్కువ ప్రీమియంతో బ్యాంకు అందిస్తున్న ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఇన్సూరెన్స్ చేయడం వల్ల మీ కుటుంబాలకు ఆర్థిక రక్షణఉంటుందని ఆయన అన్నారు ,ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి వెలుగు సిబ్బంది మహిళా సంఘాలు, రైతు సోదరులు, గ్రామ ప్రజలు బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## సుందరీకరణను పాడు చేస్తే కఠిన చర్యలు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో కూడళ్లపై, డివైడర్లపై, ప్రభుత్వ ఆస్తులపై, గోడలపై, పోస్టర్లు, బ్యానర్లు అతికించినా, రాతలు రాసినా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మరోసారి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ప్రధాన కూడళ్లలపై, డివైడర్ల మధ్యలోని స్తంభాలపై, గోడలపై బ్యానర్లు, ప్రైవేటు సంస్థల, సినిమా పోస్టర్లు అతికించడం, రాతలు రాయడం కారణంగా లక్షలాది ప్రజాధనంతో చేపట్టిన సుందరీకరణ పాడు అవుతుందని, కావున రాజకీయ పార్టీలు, మతపరమైన సంస్థలు, ఇతర ప్రైవేటు సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. దీనిని ఎవరైనా అతిక్రమించి నగర సుందరీకరణకు పాడు చేస్తే, వారిపై మున్సిపల్ కౌన్సిల్ సి.ఆర్.నెం: 78 ప్రకారం భారీ జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

## తిరుమల శ్రీవారి భక్తులకు గమనిక

తిరుమల శ్రీవారి దర్శనార్థం శ్రీవారిమెట్టు మార్గంలో నడిచివెళ్లే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక సమాచారం అందించింది. శ్రీవారిమెట్టు వద్ద ప్రస్తుతం కేటాయిస్తున్న దివ్యదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లను తాత్కాలికంగా అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్‌కు మార్చుతున్నట్లు టీటీడీ ప్రకటించింది. ఈ నూతన కౌంటర్లు జూన్ 6వ తేదీ సాయంత్రం నుంచి భక్తులకు అందుబాటులోకి రానున్నాయి. శ్రీవారిమెట్టు మార్గంలో కాలినడకన కొండపైకి వెళ్లే భక్తుల సౌలభ్యం కోసం టీటీడీ ఈ నిర?యం తీసుకుంది. శుక్రవారం సాయంత్రం నుంచి అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్‌లో నిర్దేశించిన కౌంటర్ల ద్వారా దివ్యదర్శనం టోకెన్ల జారీ ప్రక్రియ ప్రారంభమవుతుంది. టోకెన్ల లభ్యతను బట్టి, ముందుగా వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన (ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్) ఈ టోకెన్లను కేటాయిస్తారు. శనివారం నాటి శ్రీవారి దర్శనం కోసం టోకెన్లను శుక్రవారం సాయంత్రమే మంజూరు చేయనున్నారు. భక్తులు తమ ఆధార్ కార్డును తప్పనిసరిగా చూపించి ఈ దివ్యదర్శనం టోకెన్లను పొందాల్సి ఉంటుంది. దివ్యదర్శనం టోకెన్లు పొందిన భక్తులు, శ్రీవారిమెట్టు మార్గంలోని 1,200వ మెట్టు వద్ద ఏర్పాటు చేసిన స్కానింగ్ పాయింట్‌లో తమ టోకెన్‌ను స్కాన్ చేయించుకోవాలి. ఆ తర్వాతే వారిని దర్శనానికి అనుమతిస్తారు. కేవలం దివ్యదర్శనం టోకెన్లు మాత్రమే కాకుండా, సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్లను కూడా అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్‌లో కౌంటర్ల ద్వారానే అందించనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. భక్తుల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని, ఎలాంటి భద్రతాపరమైన లేదా ట్రాఫిక్ పరమైన సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో సంబంధిత అధికారులను ఆదేశించారు. టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బందితో పాటు జిల్లా పోలీసులు సమన్వయంతో పనిచేసి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## చినుకు పడితే ఆ దారి గుండా వెళ్లాలంటే గ్రామ ప్రజలకు నరకయాతన..

### స్పందించిన గ్రామ సర్పంచ్ మోహన్ రాజ్..



**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 03** ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో ఆ దారి గుండా నిత్యం వందలాదిమంది రాకపోకలు కొనసాగిస్తుంటారు అదేనండి బీసీ కాలనీలోని పెద్దబావి దగ్గర నుండి ముస్లింల స్మశాన వాటిక గుండా ఆలూరు కు గ్రామ ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు చిన్న చినుకు పడితే చాలు ఆ దారి గుండా చిన్న చెరువునే తలపించే మోకాళ్ళ లోతు గుంతలు ఉండడంతో సర్పంచ్ ద ృష్టికి ఈ విషయం వెళ్ళడంతో మనసున్న మారాజులా స్పందించిన సర్పంచ్ మోహన్ రాజ్ వెంటనే స్పందించి తన సొంత నిధులతో గ్రావెల్స్ ను వేయించి తాత్కాలిక మరమ్మతుల పనులు చేపట్టడం జరిగింది ఇప్పుడు గ్రామ ప్రజలు సాఫీగా వెళుతూ ఊపిరి పీల్చుకున్నారు లేకపోతే ఈ గుంతలలో పడి ఎంతమంది ఎన్ని రకాల ఇబ్బందులు పడేవారో అని గ్రామ ప్రజలు తెలిపారు ఇ%శీ%దుకు గ్రామ సర్పంచ్ మోహన్ రాజు కు సహకరించిన వారికి గ్రామ ప్రజలు క ృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి స్థానికుడు లొడ్డే మస్తాన్ కూడా తన వంతుగా సహకరించడం జరిగింది అని తెలిపారు టిడిపి సీనియర్ నాయకుడు కురువ రామాంజనేయులు, గ్రామ వైస్ సర్పంచ్ భర్త గరక హుస్సేన్ పాల్గొన్నారు..

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం







## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** యోగా తో వేసి సంపూర? ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది యోగభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 21 వ తేది నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో కర్నూలు జిల్లా లో 10 లక్షల మంది పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. యోగాంధ్ర లో భాగంగా ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లు, ట్రైనర్ లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయన్నారు..ప్రస్తుతం గ్రామ స్థాయిలో పోటీ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.. ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలలో యోగా నిర్వహించాలనే థీమ్ లో భాగంగా ఈరోజు ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద యోగా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు.. జూన్ 12 వ తేదీన కొండారెడ్డి బురుజు వద్ద, జూన్ 18 వ తేదీన మంత్రాలయం లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.. అదే విధంగా 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో జూన్ 17వ తేదీన కర్నూలు లో యోగా కార్యక్రమం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యం చాలా బాగుంటుందన్నారు.. ప్రతి ఒకరు యోగా చేసి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.. ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని జిల్లా లో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా జూన్ 21 వ తేదీన వైజాగ్ లో నిర్వహించనున్న యోగా దినోత్సవం కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పాల్గొంటున్నారన్నారు.. ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. యోగా గురించి దేశంలో ఉన్న ప్రజలందరికీ తెలియజేయాలి, అందర్నీ యోగాలో భాగస్వామ్యులు చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్, యోగా గురువులు ముని స్వామి, విజయ్ కుమార్

ఆధ్వర్యంలో యోగా ప్రోటోకాల్ ప్రకారం దాదాపు గంట సేపు యోగాసనాలు వేయించారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ బేగం, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఓర్వకల్లు పొదుపు ఐక్య సంఘం అధినేత విజయ భారతి, ఓర్వకల్లుఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సాగర్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా.ప్రసాద్, యోగాభ్యాసకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# రాయలసీమ పారిశ్రామికాభివృద్ధికి విమాన సర్వీస్ ఎంతో కీలకం..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**విజయవాడ - కర్నూలు విమాన సర్వీసుల పోస్టర్ విడుదల చేసిన మంత్రి టి.జి భరత్**

**రాయలసీమలో డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రిక్, గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన ప్రాజెక్టులు**

**కర్నూలుకు హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోంది**

**పారిశ్రామికవేత్తలు, సీనియర్ అధికారులు, జడ్జిల రాకపోకలకు విమాన సర్వీసు ఎంతో కీలకం.. మంత్రి టి.జి**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాయలసీమను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో మంత్రి టి.జి భరత్ విజయవాడ - కర్నూలు విమాన సర్వీసుల షెడ్యూల్ పోస్టర్‌లను విడుదల చేశారు. జూలై 2వ తేదీ నుండి విజయవాడ నుండి కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయానికి విమాన సర్వీసులు నడిపేందుకు ఇటీవలె కేంద్ర విమానయాన శాఖ అంగీకరించింది. వారంలో మూడు రోజుల పాటు ఈ విమాన సర్వీసు నడుస్తుందని ఇండిగో ప్రతినిధులు తెలిపారు. విజయవాడలో మధ్యాహ్నం 03.45 గంటలకు బయలుదేరి ఓర్వకల్లుకు 04.50 గంటలకు చేరుకుంటుందని, 05.10 గంటలకు ఓర్వకల్లులో బయలుదేరి విజయవాడకు 06.15 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. విమాన టికెట్ ధర రూ.2533 నుండి మొదలవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ రాయలసీమలో భారీగా పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. లేపాక్షి నుండి కొప్పర్తి, ఓర్వకల్లు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఎంతో అభివృద్ధి చెందనుందని చెప్పారు. ఈ ప్రాంతంలో డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రిక్, గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన పరిశ్రమలు వస్తాయన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. ఓర్వకల్లులో సెమీకండక్టర్ల పరిశ్రమ రాబోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2.%బా% పాలసీ విడుదల చేసిన వెంటనే ఈ పరిశ్రమకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయన్నారు. ఓర్వకల్లుకు విమాన సర్వీసు ఉండటం వల్ల పారిశ్రామికవేత్తలు, సీనియర్ ఐఏఎస్ అధికారుల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. త్వరలోనే హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటగా ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో ఇండిగో విమాన సర్వీసు నడుస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి రోజూ విమాన సర్వీసు అందుబాటులో ఉండేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇండిగో విజయవాడ సేల్స్ మేనేజర్ మోహిత్ కృష?, కర్నూలు సేల్స్ మేనేజర్ రవిబాబు, విమానాశ్రయ అసిస్టెంట్ మేనేజర్ సుభాని, సుజన్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి





## రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆసుపత్రి యాజమాన్యాలను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు ఉచితంగా వైద్యం అందించే పథకమని, రోగుల నుండి డబ్బు తీసుకోవడం సముచితం కాదని హితవు పలికారు. ఆసుపత్రి యాజమాన్యాలు రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నట్లు ఐ వి ఆర్ ఎస్ ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణలో తేలిందన్నారు.. నగరంలోని సంజీవిని హాస్పిటల్, సుఖీభవ హాస్పిటల్, కర్నూలు హార్ట్ అండ్ బ్రెయిన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుండి డబ్బులు తీసుకుంటున్నట్లు ప్రజల నుండి ఎక్కువ ఫిర్యాదులు అందాయన్నారు. ఈ హాస్పిటల్ లపై ఫిర్యాదులు నిజమా, కాదా అని ఎంక్వయిరీ చేయాలని, నిజమైతే వీటిని డీఎంపానెల్ మెంట్ చేయాలని కలెక్టర్ డి ఎం హెచ్ వో ను ఆదేశించారు. ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ ఆసుపత్రుల యాజమాన్యాలకు సూచించారు.. ఆయా ఆస్పత్రుల్లో రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నారా అని రోగుల నుండి ఫీడ్బ్యాక్ తీసుకోవాలని కలెక్టర్ యాజమాన్యాలకు సూచించారు.. ఎన్టీఆర్ వైద్య సేవ కింద మందులను బయట తీసుకోవాలని రాయకూడదని, ఉచితంగా ఆస్పత్రులే ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. రోగి డిశ్చార్జ్ అయిన తర్వాత కూడా ఆరోగ్య పరిస్థితులను ఫాలోఅప్ చేయాలని, అలాగే ఫాలో అప్ మెడిసిన్స్ కూడా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.. ఆసుపత్రులపై వస్తున్న ఫిర్యాదులకు సంబంధించి డిఎంహెచ్ఓ, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ నెలలో ఒకసారి సమావేశం నిర్వహించుకొని ఫిర్యాదులపై వివరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డా.ఎంవిఎన్ఎస్వి.భాస్కర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ఇన్చార్జి జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఇంఛార్జి డిసిహెచ్ఎస్ డా.రామకృష?, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పై , సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన.





**ప్రజల్లో అవగాహన తేవడం, అప్రమత్తం చేయడమే లక్ష్యం.**

**డిజిటల్ వాహన ద్వారా అవగాహన.**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ ఆధ్వర్యంలో ఈ రోజు కర్నూల్ రాజ్‌విహార్ సర్కిల్‌లో, ఆర్ఎస్ రోడ్ లో డిజిటల్ వాహనం ద్వారా ఎల్ఈడీ స్క్రీన్‌తో ట్రాఫిక్ రూల్స్ పై, హెల్మెట్ గురించి , సైబర్ నేరాల బారిన పడకూడదని కర్నూల్ ప్రజలకు డిజిటల్ వాహనం ద్వారా వీడియోలను ప్రదర్శన చేసి అవగాహన కల్పించారు. రోజూ రోజూ కూ సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు.చదువుకోని వారు, చదువుకున్నవాళ్ళు కూడా ఇద్దరూ సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతున్నారన్నారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు , తక్కువ డబ్బులు పెట్టుబడి పెడితే అధికంగా డబ్బు ఇస్తామని, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ , తదితర సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించారు. రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో/ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ ... లింక్ / మెసేజీ ఫ్రాడ్... ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయించి వివరిస్తున్నారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి... సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తున్నారు. సైబర్ మోసగాళ్ళ బారిన పడ్డార వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ %షుషు.ఎఎవతీఎతీఱవ.స్త్రశీఙ.ఱఅ% ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఈ సాల కప్ నమదే!

ఈ సాల కప్ నమదే (ఈ ఏడాది కప్ మనదే) అంటూ... 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు తొలిసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ట్రోఫీని కైవసం చేసుకుంది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పంజాబ్ సూపర్ కింగ్స్‌పై అద్భుత విజయం సాధించి, బెంగళూరు నగరానికి చిరస్మరణీయమైన రాత్రిని అందించింది. ఈ చారిత్రక విజయంతో నగరం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. మ్యాచ్ ముగిసిన వెంటనే బెంగళూరు వీధులు జనసంద్రంగా మారాయి. అభిమానులు జెండాలు ఊపుతూ, బాణాసంచా కాలుస్తూ, నినాదాలతో హోరెత్తించారు. ఇందిరానగర్ నుండి కోరమంగళ వరకు, ఎంజీ రోడ్ నుండి బ్రిగేడ్ రోడ్ వరకు నగరం మొత్తం ఎరుపు, బంగారు వరా?లతో నిండిపోయింది. అభిమానుల పాటలు, నృత్యాలు, కేరింతలతో రాత్రంతా సందడి వాతావరణం నెలకొంది. చర్చ్ స్ట్రీట్‌లోని పబ్‌లు, కేఫ్‌ల వద్ద వందలాది మంది అభిమానులు గుమిగూడి మ్యాచ్ చివరి క్షణాలను వీక్షించారు. ఆర్సీబీ గెలుపు ఖరారైన వెంటనే, అపరిచితులు సైతం ఆనందంతో ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. యువకులు బాణాసంచా కాల్చగా, "ఈ సాలా కప్ నమదే!" నినాదాలు మిన్నంటాయి. సోషల్ మీడియాలో షేర్ అయిన వీడియోలు అక్కడి ఉద్విగ్న వాతావరణాన్ని కళ్లకు కట్టాయి. "ఇది దీపావళి కాదు, బెంగళూరులో ఆర్సీబీ దివస్!" అని ఒక యూజర్ పోస్ట్ చేయగా, "బ్రిగేడ్ రోడ్ ఇంత సజీవంగా ఎప్పుడూ కనిపించలేదు - 18 ఏళ్ల ఆశ, నమ్మకం, అభిరుచి చివరికి ఫలించాయి!" అని మరో యూజర్ రాశారు. ముఖ్యంగా కోరమంగళ, ఇందిరానగర్ ప్రాంతాల్లో బైక్‌లు, కార్లపై ఆర్సీబీ జెండాలతో అభిమానులు ప్రదర్శనలు నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాలుగా జట్టుకు అండగా నిలిచిన విరాట్ కోహ్లీ పేరుతో నినాదాలు చేశారు. "ఈ క్షణం కోసం 18 ఏళ్లు ఎదురుచూశాం! ఇది కలో నిజమో అర్థం కావడం లేదు," అని జేపీ నగర్‌లోని ఓ స్పోర్ట్స్ బార్ బయట ఓ అభిమాని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.




# కోసిగిలో టిడిపి శ్రేణులపై వైసీపీ వర్గీయుల దాడిని ఖండించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా కోసిగిలో టిడిపి కార్యకర్తల పై వైసీపి వర్గీయులు చేసిన దాడిని ఎం.పి బస్తిపాటి నాగరాజు ఖండించారు...ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన , ఫోన్ ద్వారా ఘటన పై పోలీస్ అధికారులతో మాట్లాడారు ...దాడికి పాల్పడిన వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు..టిడిపి నాయకుడి కుమారుడి పెళ్లి ఊరేగింపులో తెలుగుదేశం పార్టీ కి సంబంధించిన పాటలు పెట్టారాని వైకాపా నాయకులు మూకుమ్మడి గా దాడికి పాల్పడటం సిగ్గుచేటని మండిపడ్డారు..ఎన్నికల్లో జగన్ పార్టీని ప్రజలు తిరస్కరించి 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ నాయకుల్లో మార్పు రాకపోవడం విచారకరమన్నారు ..

# ట్రాక్టర్ బోల్తా రైతు కు తీవ్ర గాయాలు.



రుద్రవరం. జూన్ 03 పల్లె వెలుగు : మండలంలోని రుద్రవరం అప్పన్నపల్లి ప్రధాన రహదారిలో ఉన్న వెంగన్న మాడిశెట్టి సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు కొండ మాయ పల్లి గ్రామానికి చెందిన రైతు జమాల్ తన పొలంలో ట్రాక్టర్ తో పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటంతో అతనికి తీవ్ర గాయాలు అన్నారు. దీంతో చికిత్స నిమిత్తము రుద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు అన్నారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరము మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

# బిఎస్ఎఫ్ జవాన్ భూ సమస్యను పరిష్కరించిన రెవిన్యూ అధికారులు



అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 03: మండల పరిధిలోని ఉడుగూరు గ్రామ బిఎస్ఎఫ్ జవాన్ డి నరసింహమూర్తి తన భార్య వాళ్ళ తండ్రి భూమిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు వారి కుటుంబీకులు తమ భూమిని ఆక్రమించుకున్నారని సోషల్ మీడియా వేదికగా వైరల్ అయిన విషయం తెలిసిందే. స్పందించిన న్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి వారికి సంబంధించిన భూ రికార్డులను పరిశీలించిన రెవెన్యూ అధికారులు పోలీసు ప్రొటెక్షన్ ద్వారా తాసిల్దార్ లక్ష్మీనరసింహం మరియు మడకశిర రూరల్ సీఐ రాజకుమార్ వారి సిబ్బందితో కలిసి బాధిత బిఎస్ఎఫ్ జవాన్ వారి మామ కదురప్ప కు అప్పగించడం జరిగింది. తాసిల్దార్ లక్ష్మి నరసింహ మాట్లాడుతూ బిఎస్ఎఫ్ జవాన్ వారి మామ కదిరప్ప భూమిని ఆక్రమణదారుల నుంచి 2 ఎకరాల 2 సెంట్లు భూమిని వారి ఎదురుగా జెసిబి తో చెదును చేసి సర్వేయర్ల ద్వారా సర్వే చేపించి హద్దులు హద్దులు సమేతం చూపించి భూ నకలు సమేతం బాధితులకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. స్పందించిన ప్రభుత్వ అధికారులకు ఈ సమస్యను పరిష్కరించడానికి సహాయపడిన మంత్రి నారా లోకేష్ మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కృవృద్ధురాలు ఇంటికి రేషన్ పంపిణీ చేసిన తాసిల్దార్



అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 03: మండల పరిధిలోని గౌనసకుంట గ్రామం నందు రేషన్ షాపును తాసిల్దార్ లక్ష్మీనరసింహం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం కృవృద్ధురాలు లింగమ్మ కు స్వయాన తాసిల్దార్ లక్ష్మీనరసింహం మరియు డీలర్ నాగరాజు ఇంటి వద్దకే తీసుకెళ్లి రేషన్ పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రేషన్ షాపులను మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రేషన్ దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వినియోగదారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తారని, రేషన్ షాపుల వద్ద ఒక క్యూఆర్ కోడ్ కూడా పెట్టించి, వినియోగదారులు ఏదైనా ఫిర్యాదు చేయాలనుకుంటే డైరెక్ట్ గా స్కాన్ చేసి తమ సమస్యలు చెప్పుకోవచ్చని అలానే దివ్యాంగులు, వృద్ధుల కోసం సెపరేట్ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేయాలని డీలర్లకు తాసిల్దార్ సూచించారు.

# మైనారిటీల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

## -కేంద్ర పథకాల సమర్థ వినియోగానికి కార్యాచరణ- మంత్రి ఫరూక్

## -పీఎం వికాస్, పీఎంజేవీకే, ఎన్ఎండిఎఫ్ సి పథకాలపై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష

**అమరావతి. జూన్ 03 . పల్లె వెలుగు ):** రాష్ట్రంలోని మైనారిటీల ఆర్థిక స్వావలంబన, సామాజిక స్థితిగతులను మెరుగుపరచడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మైనారిటీ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి కార్యాచరణ బద్ధంగా ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.మంగళవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కేంద్ర పథకాలపై మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు. ప్రధానమంత్రి విరాసత్ క సంవర్ధన్ ( పీఎం వికాస్ ), ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం ( పీఎంజేవీకే ), జాతీయ మైనారిటీల అభివ ృద్ధి ఆర్థిక సంస్థ ( ఎన్ ఎం డి ఎఫ్ సి ) పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం, అందుకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై మంత్రి ఫరూక్ సుదీర్ఘంగా సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వక్ఫ్ సర్వే కమిషనర్ షిరీన్ బేగం,



మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎం.డి ఏ. శేఖర్, వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, మైనారిటీ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ సుధాకర్ రావు తదితరులతో కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న పథకాలపై, పురోగతికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి ఫరూక్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ స్కాలర్షిప్ లు, పీఎం వికాస్, పీఎంజేవీకే, ఎన్ ఎం డి ఎఫ్ సి పథకాల ద్వారా మైనారిటీలలో ఆర్థిక స్వావల%శీ%బన సాధించడానికి, వ ృత్తి నైపుణ్య అభివ ృద్ధితో ఉపాధి అవకాశాలను పెంపొందించడం కోసం, విద్యను మరింత అందుబాటులోకి మైనారిటీల చెంతకు చేర్చడం ద్వారా సామాజిక స్థితిగతులలో ఉన్నత స్థాయిలో మెరుగుపరిచేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మైనారిటీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్దంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. మైనారిటీ మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న విభాగాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మైనారిటీ సంక్షేమ పథకాల అమలు కోసం, కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ఆయా విభాగాలు కలిసి పనిచేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. మైనార్టీల ఆర్థిక ఉన్నతి కోసం, స్వయం ఉపాధి కల్పన కోసం నైపుణ్య అభివ ృద్ధి శిక్షణతో పాటు, సరళీక ృతమైన విధానాలతో రుణాలను బ్యాంకుల ద్వారా అందించడం, రాయితీకి సంబంధించిన అంశాలపై అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.

# ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి ఆధ్వర్యంలో నేత్రదానం



**నంద్యాల ప్రతినిధి. జూన్ 03 . పల్లె వెలుగు ):** నంద్యాల పట్టణంలోని బొంతల వీధికి చెందిన మారెం శ్రీదేవి ( 45 ) అనే అవివాహిత ఆమె మరణాంతరం ఆమె కోరిక మేరకు వారి అన్న మారెం రమేష్ బాబు ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి అధ్యక్షుడు ఫణింద్రకు, చైర్మన్ విషు? గాయత్రి కి తెలియపరిచారు. వారు వెంటనే స్పందించి ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు బాపూజీ నాయక్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఐ బ్యాంకు వారికి తెలియపరిచి నేత్రాలను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకుకు పంపించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి అధ్యక్షుడు ఫణీంద్ర మాట్లాడుతూ మరణించిన తర్వాత వారి నేత్రాలు మట్టిలో కలిసిపోయే దాని కంటే నేత్రదానం చేయడం మంచిదన్నారు. ఒకరు నేత్రదానం చేయడం వలన 6 మందికి చూపు ప్రసాదించవచ్చునని తెలిపారు. దాదాపు ఇప్పటికే 65 మందికి పైగా అంధులకు చూపు వచ్చే విధంగా క ృషి చేయడం జరిగిందన్నారు. ఎవరైనా మరణిస్తే మరణాంతరం నేత్రదానం చేయవలసిన కుటుంబ సభ్యులు నేత్ర ప్రాజెక్టు చైర్మన్ విషు? గాయత్రి కి తెలియపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు భ్రమరాంబ, ప్రభాకర్, ఈ బ్లడ్ కోఆర్డినేటర్ కిషోర్, రమేష్ బాబు, అనిల్, సుధాకర్, సులోచన, ప్రదీప్ ,శైలజ, రెడ్ క్రాస్ టెక్నీషియన్స్ నాగన్న ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశ్రయం జీవితానికి చరితార్థం చేకూరుస్తుంది





## -డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే

**నంద్యాల ప్రతినిధి. జూన్ 03 . పల్లె వెలుగు )** :మహనీయుల ఆశ్రయం ఉత్తమ మార్గాన నడుచుటకు, ఉన్నత లక్ష్యానికి చేరుకోవడానికి తోడ్పడి జీవితానికి చరితార్థం చేకూరుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో దేవనకొండ మండలం, తెర్నేకల్ గ్రామంలోని శ్రీ కొండ మాధవ స్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ యం. అరుణ్ కుమార్ మాట్లాడుతూ సమాజాన్ని ఐకమత్యంగా ఉంచి ధర్మ మార్గాన నడిపించేది ధార్మిక కార్యక్రమాలేనని ఇటువంటి కార్యక్రమాలు జనులందరూ ఆదరించాలని పిలుపునిచ్చారు. తదనంతరం ధార్మిక ప్రవచకులు బత్తల సుంకయ్య శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. స్థానిక భజన మండలి చేసిన భజనలు భక్తులను తన్మయపరిచినది. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ బూడిదిన్నె మధు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.టీ.సీ. ఎన్. శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్త కొండగేరి శ్రీరాములు, బోయ చెన్నప్ప, సగర సంగం అధ్యక్షులు గడ్డం నాగరాజు, భజన మండలి అధ్యక్షులు కె. మురళి, మాల రాజు, మొండి పెద్ద మాదన్న, మూకి నాగేంద్ర, పూజారి మాదన్న, మాల పెద్దయ్య, మూలింటి మాదన్న, గుర్రాల లక్ష్మన్న, పాల్గొన్నారు. వడ్డె తిమ్మప్ప,దుమ్ము హనుమంతు,శ్రీ శివయోగి సిద్దరంగ లింగేశ్వర శివాచార్య స్వామి శిష్య బ ృందంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో భాగంగా నిరుపేద విద్యార్థులకు స్కూల్ ఫీజులు ఉచితం,

## శ్రీ పద్మావతి హైస్కూల్ వరుసగా మూడవ సంవత్సరం సంచలన నిర్ణయం, ఆత్మకూరు పట్టణ, గ్రామీణ నిరుపేద విద్యార్థులకు సువర్ణాకాశం,




**ఆత్మకూరు జూన్ 3 పల్లె వెలుగు** ఆత్మకూరు పట్టణంలోని తోటగేరి వీధిలో ఉన్న శ్రీ పద్మావతి హైస్కూల్ యాజమాన్యం సంచలన నిర?యంతో నిరుపేద ఆనాథ విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు ముందడుగు వేసింది. నిరుపేద అనాథ విద్యార్థినీ విద్యార్థులకు ఒక సువర? అవకాశాన్ని ఇస్తోంది. ప్రస్తుత సమాజంలో విద్య వ్యాపారంగా మారింది. వివిధ రకాల ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అయితే ఆత్మకూరు పట్టణంలోని శ్రీ పద్మావతి హైస్కూల్ మాత్రం ఇందుకు భిన్నంగా ముందుకు సాగుతోంది. ఇప్పటి వరకూ ప్రయివేటు పాఠశాలలయాజమాన్యాలు ఎవరూ తీసుకోని నిర?యం తీసుకుని ముందడుగు వేస్తుంది. నిరుపేద అనాథ విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది. శ్రీ పద్మావతి స్కూల్ యాజమాన్యం. విద్యార్థినీ విద్యార్థులు నిరు పేదలై తల్లి లేదా తండ్రి చనిపోయిన వారికి ఉచితంగా విద్యను అందిస్తామని చెబుతోంది.ఆత్మకూరు పట్టణంలోని తోటగేరి వీధిలో శ్రీ పద్మావతి హైస్కూల్ను 1984లో ప్రారంభించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు పాఠ్యంశాలను అలవోకగా అర్థమయ్యేలా భోధిస్తూ ముందుకు సాగుతున్నారు. విద్య, ఉద్యోగ రంగంలో విశేష అనుభవం కలిగిన స్నేహ స్టడీ సర్కిల్ యాజమన్యం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుంచి క్లాసులు నిర్వహణ చేపడుతున్నారు. ఆత్మకూరు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నిరుపేద అనాథ విద్యార్థినీ, విద్యార్థులకు వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉచితంగా విద్యాబోధన చేస్తామని స్నేహ స్టడీ సర్కిల్ యాజమాన్యం సంచలన నిర?యం తీసుకుంది. అలాగే ఇతర ప్రయివేటు పాఠశాలల నుంచి శ్రీ పద్మావతి హైస్కూల్ లో 2025-2026 విద్యా సంవత్సరానికి చేరే విద్యార్థులకు ఎలాంటి అడ్మిషన్ ఫీజు వసూలు చేయడంలేదు.పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలవంతమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకునాణ్యమైన విద్యాభోధన అందిస్తున్నారు. ఉన్నత విద్యకుఉపయోగపడేలా కంప్యూటర్ క్లాసులను విద్యార్థులకు పాఠశాలలోబోధిస్తున్నారు. అలాగే విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు సైతం నిర్వహిస్తున్నారు. పాఠశాలలో లైబ్రరీతో పాటు ల్యాబ్ నిర్వహణ చేపడుతూవిద్యార్థులకు సైన్స్ పట్ల మరింత అవగాహన కల్పిస్తున్నారు. నిత్యం చదువులతో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా మానసిక ఉ ల్లాసానికి క్రీడలు, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పర్సనాలిటీ డెవలప్ మెంట్ క్లాసులు కూడా నిర్వహిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగేలా క ృషి చేస్తున్నారు. 2024-25 పదవ తరగతి ఫలితాల్లో సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 పైగా మరియు ముగ్గురికి మనహా అందరికి 400 పైగా మార్కులు సాధించారు. 2024-25 పదో తరగతి ఫలితాల్లో యస్. అష్రఫ్ 570 మార్కులు, డి.రుక్సాన 562 మార్కులు, యం. మదిహా 562 మార్కులు సాధించి స్కూల్ టాపర్గా నిలిచారు.సామాజిక ద ృక్పథంతో ఈ నిర?యం తీసుకున్నారు, పి.ఆశా, శ్రీ పద్మావతి హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ సామాజిక ద ృక్పథంతో నిరుపేద అనాథ విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని నిర?యం తీసుకున్నాం. ప్రస్తుత పరిస్థితిలో ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ఉన్నతంగా చదివించాలని అనుకుంటుంటారు. డబ్బు లేకపోయినా అప్పు చేసి పిల్లలను ప్రయివేటు పాఠశాలల్లో చేర్పిస్తుంటారు. ఆత్మకూరు పట్టణ, చుట్టుపక్కల గ్రామాల్లోని నిరుపేద అనాథ విద్యార్థులను ఆదుకునేందుకు తమవంతు సాయంగా ఉచితంగా విద్యను అందించడానికి స్నేహ స్టడీ సర్కిల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచితంగా విద్య అందించేందుకు ఈ నిర?యం తీసుకున్నాము. గత మూడు సంవత్సరాలలో 75 మందికి పైగా నిరుపేద అనాథ విద్యార్థులకు ఉచిత విద్యా అందిస్తున్నట్లు డైరెక్టర్ పి.ఆశ తెలిపారు,

# రెడ్ క్రాస్ సేవలు విస్తృతం చేయాలి..

## మరో రెండు డయాలసిస్ మిషన్లతో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించాలి.. మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గానికి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సూచన..

**ఏలూరు,చీఫ్ బ్యూరో జూన్,3: పల్లె వెలుగు** ప్రస్తుతం రెడ్ క్రాస్ వద్దవున్న రెండు డయాలసిస్ మిషన్లకు అదనంగా మరో రెండు డయాలసిస్ మిషన్లతో డయాలసిస్ సెంటర్ ను త్వరగా ప్రారంభించే ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రెడ్ క్రాస్ కార్యవర్గానికి సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ ఎంబీఎస్వీ ప్రసాద్, కమిటీ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ కె. వెట్రి సెల్వి వారిని మర్యాదపూర్వకంగా కలిసి రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న కార్యక్రమాల పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వాయ్ హాన్ కాఫీ లిమిటెడ్ వారు అందిస్తామన్న మరో రెండు మిషన్లతో రక్త యూనిట్ల నిల్వలను పెంచి రెడ్ క్రాస్ బ్లడ్ బ్లెడ్ కేంద్రంలో నాణ్యమైన, సురక్షితమైన రక్తాన్ని



అవసరమైన ప్రజలకు అందించేలా క ృషి చేయాలన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని సేవా కార్యక్రమాలలో ప్రథమ స్థానంలో ఉండేలా కమిటీ సభ్యులు అందరూ సమిష్టిగా క ృషి చేయాలని, అందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న ఏలూరు శాసనసభ్యుడు బడేటి రాధాక ృష?య్య( చంటి) మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను జిల్లాలోని ప్రజలకు అందించే విషయంలో ఏలూరు నియోజకవర్గం తరఫున తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, వ ృద్ధాశ్రమం, తెర్షియరి కేర్ సెంటర్, యోగ సెంటర్, చనిపోయిన వ్యక్తులకు ఉపయోగించే ఫ్రీజర్ బాక్సులు వంటి సేవ కార్యక్రమాలను దాతల సహకారంతో దశలవారీగా ఏర్పాటు చేయడం కోసం ఒక ఎకరం స్థలంను రెడ్ క్రాస్ సొసైటీకి కేటాయించాలని కోరగా ఈ విషయాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ జె.సత్యనారాయణ రాజు, ట్రెజరర్ ఎన్.బ్రహ్మానందం, ఆడిటర్ జి.శ్రీకాంత్, కార్యదర్శి బి. బెన్నీ, కమిటీ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు, ఎం.చంద్రశేఖర్ మేతర అజయ్ బాబు, ఎం వివి నాగేశ్వరరావు, కే. శ్రీనివాస్, ఎం.మురళీక ృష?, పి.శ్రీరామరాజు బి.లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# యోగ సాధన వల్ల శారీరిక మానసిక వికాసం

## ఈ.ఓ అశ్వని కుమార్

**శిరివెళ్ల : (పల్లె వెలుగు** నిత్య జీవితంలో ప్రతి రోజూ యోగా సాధనకు సమయం కేటాయించుకొని ఆసనాలు చేయడం వల్ల శారీరిక మానసిక వికాసం సిద్ధిస్తుందని శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈవో అశ్వినీ కుమార్ తెలియజేశారు. మండల కేంద్రంలోని 1వ సచివాలయ



సమావేశ భవనంలో యోగాంధ్రా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నదని. భారత దేశంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం నుంచీ మన పూర్వీకులు యోగ అభ్యసిస్తూ వస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాలలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న యోగాను రోజు వారీ దిన చర్యల్లో ఒక భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఈఓ పేర్కొన్నారు నిత్యజీవితంలో ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు రకరకాల యోగాసనాలు ఉన్నాయని సూచించారు. శ్వాస కోస సంబంధమైన ఆరోగ్యం కోసం రకరకాల ప్రాణాయామాలు, బ్రీథింగ్ ఎక్సర్సైజులు ధ్యానం, శ్వాస మీద ధ్యాస లాంటి వాటి వల్ల మానషిక ప్రశాంతత లభిస్తుందన్నారు. యోగా చేయడం వల్ల శ్రద్ధ, ఏకాగ్రత పెరిగి కోపం అసూయ ఈర్ష ద్వేషాలు దూరమై ఒత్తిడి లేని జీవితం లభిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు యోగ ఆసనాలను దినచర్యలలో ఒక భాగం చేసుకోవాలని ఇఓ అశ్వని కుమార్ తెలియజేశారు.

# రైతులను ముప్పు తిప్పలు పెడుతున్న యూనియన్ బ్యాంక్ శిరువెళ్ల బ్రాంచ్ మేనేజర్.

**శిరివెళ్ల : పల్లె వెలుగు** మండల కేంద్రంలోని శిరివెళ్ల మెట్ట సమీపంలో గల యూనియన్ బ్యాంక్ శిరివెళ్ల బ్రాంచ్ మేనేజర్ రైతులను ముప్ప తిప్పలు పెడుతున్నారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. క్రాప్ రుణాల కోసం యూనియన్ బ్యాంకు వద్దకు వెళ్లే రైతులకు అడంగల్ వన్ బి వంటి రెవెన్యూ డిజిటల్ డాక్యుమెంట్స్ బ్యాంకుకు తీసుకువెళ్లి రుణాలు రెన్యూవలు చేయాలని కొత్తవి ఇవ్వాలని కోరుతుంటే ఇవేవీ చాలవన్నట్లు కొత్తగా తాసిల్దార్ సంతకం కావాలని కొరివి పెడుతు ఇబ్బందులు స ృష్టిస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో అర్హులైన ప్రతి రైతుకు క్రాప్ రుణాలు కౌలు రుణాలు మాటిగేజ్ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం బ్యాంకులకు వ్యవసాయ శాఖ సంబంధించి రాయితీలు విడుదల చేస్తుంటే ఒకపక్క కొందరు బ్రాంచ్ మేనేజర్లు సంబంధంలేని రెవెన్యూ రికార్డులు తీసుకురావాలని ఆదేశించడం పట్ల బ్యాంకు మేనేజర్లపై రైతులు అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు. అన్ని బ్యాంకులు తాజాగా ప్రింట్ తీసిన ఒన్ బి అడంగల్ పట్టాదారు పాసు పుస్తకాలను ప్రామాణికంగా చేసుకొని రుణాలు ఇస్తుంటే శిరివెళ్ల యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ మాత్రం తాసిల్దార్ సంతకం పెట్టాలంటూ రైతులను విసిగిస్తూ వేధిస్తూ బ్యాంకుకు తిప్పుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా శిరివెళ్ల తాసిల్దార్ పుష్పకుమారి మాట్లాడుతూ ఎక్కడలేని కొత్త పద్ధతి శిరివెళ్ల యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ వారు పెడుతున్నారని ఆన్లైన్ రెవెన్యూ రికార్డులు బ్యాంకు లోనే చెక్ చేసుకోవచ్చని రికార్డులు సక్రమంగా ఉంటే అడంగల్ పట్టాదారు పాసుపుస్తకం ప్రామాణికంగా చేసుకొని అర్హులైన వారికి రుణాలు ఇవ్వవచ్చన్నారు. కానీ శిరివెళ్ల యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ లో మాత్రం అందుకు విరుద్ధంగా తాసిల్దార్ సంతకం కావాలంటూ రైతులను రెవెన్యూ కార్యాలయానికి పంపడం పట్ల జిల్లా ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకువెళతానని తాసిల్దార్ పుష్పకుమారి విలేకరులతో పేర్కొన్నారు.



# 5వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టండి

## -టెలికాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. జూన్ 03 .పల్లె వెలుగు ):ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తేదీన పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భాన్నీ పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంపై అధికారులతో టెలికానారెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డీఓలు, డిప్యూటీ సీఈఓ, మున్సిపల్ ఇంజనీర్లు, ఎంపిడిఓలు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ టెలికానారెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓలు, స్పెషల్ ఆఫీసర్లను కలెక్టర్ ఆదేశించారు. 489 గ్రామ పంచాయతీల్లో ప్రతి గ్రామ పంచాయతీలో 200 నుండి 250 మొక్కల చొప్పున లక్ష మొక్కలను నాటాలన్నారు. ఐదు మున్సిపాలిటీల పరిధిల్లో 30వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి పాఠశాలకు 30 మొక్కల చొప్పున 1300 ప్రభుత్వ పాఠశాలల్లో 39 వేల మొక్కలను నాటేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 21 ప్రభుత్వ కళాశాలల ఆవరణంలో 50 మొక్కల చొప్పున వెయ్యి మొక్కలు నాటించేందుకు చర్యలు తీసుకోవాలని డీవీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సాంఘిక సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమ, రెసిడెన్షియల్ వసతి గృహాల్లో 5వేల మొక్కలు నాటేలా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ, మైనింగ్ శాఖలలో 15 వేల మొక్కలు నాటేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో 30 వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఇరిగేషన్ తదితర అనుబంధ రంగాల్లో కెనాల్ బండ్స్, పొలాల గట్ల మీద మొక్కలు పెంచేలా చూడాలన్నారు. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో 40 వేల మొక్కలు నాటేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ డిఎఫ్ఓ లను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా హౌసింగ్ కాలనీలలో ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి 20వేల లక్ష్యాన్ని పూర్తి చేయాలని హౌసింగ్ పిడిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ



కార్యాలయాల పరిధిలో 10 వేల మొక్కలు నాటాలన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, నేషనల్ హైవే పరిధిలో ఉన్న వసతి గృహాల్లో 5 వేల మొక్కలు నాటాలన్నారు. అదే విధంగా అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాల ఆవరణలలో 75 వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# గ్రామసర్పంచ్ ఇచ్చిన పిర్యాదుకు వివరణ పత్రం సమర్పించిన రేషన్ డీలర్లు



పాములపాడు జూన్ 3 (పల్లె వెలుగు- మండల కేంద్రమైన పాములపాడులో సోమవారం నాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ తహసీల్దార్ జి. సుభద్రమ్మ కు ఇచ్చిన పిర్యాదుకు వివరణ ఇస్తూ రేషన్ డీలర్లు నాగభూషణం పద్మావతి చేసే కుమారి లు వినతి పత్రం సమర్పించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు మేరకు,జూన్-1న రేషన్ సరుకులు పంపిణి చేయాలని అధికారులు మాకు ఆదేశాలు పంపించారు. ఆదివారం ఉదయం ప్రారంభించాలని కోరడంతో, సెలవు దినం కావున యధావిధిగా పాతపద్ధతిలోనే పంపిణి చేపట్టామని తహసిల్దార్ కు వివరణ ఇచ్చారు. మా రేషన్ దుకాణాల దగ్గర జూన్ 1వ తేదీన కార్డు దారులు అధిక సంఖ్యలో ఉన్నందున ప్రజలకు ఇబ్బంది కలగకుండా రేషన్ పంపిణి చేపట్టామని తెలియజేశారు. అయితే సర్పంచ్ పిలవలేదని, ప్రోటోకాల్ పాటించలేదని పిర్యాదు చేశారు, మాకు సర్పంచ్ అంటే చాలా అభిమానం ఉందని అన్నారు. గ్రామ సర్పంచ్ చేసే అభివృద్ధి పనులను మేము చూసి చాలా సంతోష పడుతున్నామన్నారు. మేము గ్రామ సర్పంచు గురించి ఎటువంటి వివాదస్పద వ్యాఖ్యలు చేయలేదన్నారు. ఎవరో సరిపోని వారు మా గురించి చెడుగా చెప్పారన్నారు. అయితే రేషన్ డీలర్లుగా మేము తెలుపునది ఏమిటంటే, ఇలాంటి పొరపాటు మల్లి పునరావృతం కాకుండా చూసుకుంటామని డీలర్లు నాగభూషణం, పద్మావతి, శేషకుమారి అయిన మేము తహసీల్దార్ జి.సుభద్రమ్మ కు పిర్యాదు కు బదులుగా వివరణ ఇస్తూ తెలియజేశారు.

# లక్ష్మీనగర్ లో ఇంటింటికీ ప్రజాసమస్యల పరిష్కార యాత్ర



పల్లె వెలుగు వెలుగోడు: మండల టిడిపి నేతలు ప్రజల సమస్యల పరిష్కారానికి ముందడుగు వేశారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, టౌన్ ప్రెసిడెంట్ మోమీన్ రసూల్ నేతృత్వంలో లక్ష్మీనగర్ లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు డా.జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, ప్రజల అభివృద్ధి కోసమే తమ పార్టీ కృషి చేస్తుందనీ, సకాలంలో సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అబ్దుల్ కలాం, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, పాల శంకర్ రెడ్డి, వార్డ్ మెంబర్ షఫీఉల్లా, పీర్ భాష, కేశవ గౌడ్, కరిముల్లా,చంద్ర,తదితరులు పాల్గొని ప్రజల అభిప్రాయాలను విన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేయండి



## -రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. జూన్ 03 . పల్లె వెలుగు ):జిల్లాలో ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కానారేన్స్ హాలు నుండి పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు, ఎనర్జీ అసిస్టెంట్లతో వీడియో కానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసుకున్న దరఖాస్తులలో 458 దరఖాస్తులు కన్వర్ట్ అయి సంబంధిత వెండర్ నుండి కమీషనింగ్ కు వెళ్లాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 97 వేల మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్యఘర్ సోలార్ ప్యానల్స్ కనెక్షన్ కోసం పేర్ల నమోదు చేసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలు మినహా పిఎం సూర్య ఘర్ పథకం క్రింద దాదాపు 20 వేల మంది రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ అయి కన్వర్ట్ కింద ఉన్న 1513 దరఖాస్తులను కమీషనింగ్ ఈనెలాఖరిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో మరో 1513 దరఖాస్తులు కమీషనింగ్ కోసం వెండర్ కు రావాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను కమీషనింగ్ చేసేందుకు వెండర్లు చర్యలు తీసుకునేలా ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మిగిలిన దరఖాస్తులను త్వరితగతిన వెండర్ వద్దకు కమీషనింగ్ కు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు బ్యాంకుకు అనుసంధానం చేసి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 27 బ్యాంకులకు 27 గ్రామాలు కేటాయించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకొని రావాలని ఎనర్జీ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల ద్వారా అందజేసే రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా పాండురంగాపురం గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద తీసుకొని రావాలన్నదే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.వీడియో కానారేన్స్ లో ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీరు సుధాకర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వేలను పెండింగ్లో ఉంచోద్దు

## -యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయండి



కొత్తపల్లి- పల్లె వెలుగు : సచివాలయ సిబ్బంది గ్రామాలలో నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలను పెండింగ్లో ఉంచకూడదని ఆత్మకూరు డీఎల్డీఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని'దుద్యాల, ఎదురుపాడు గ్రామాల సచివాలయాలను ఎంపీడీఓ మేరితో కలసి ఆకస్మీక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న ప్రభుత్వ సర్వేలు అన్ని త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. అదేవిధంగా యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం కోసం రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలని సూచించారు. సిబ్బంది విదులకు కూడా సరైన సమయంలో హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

# మొక్కలు నాటండి- ప్రకృతిని కాపాడండి..

## జూన్ 5న సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం..

## జిల్లాలో 4.50 లక్షలు మొక్కలు నాటాలని లక్ష్యం..

ఏలూరు,చీఫ్ బ్యూరో జూన్,3: పల్లె వెలుగు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 5న జిల్లా వ్యాప్తంగా 4.50 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున మొక్కలు నాటే కార్యక్రమంపై వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, ఈఓపి ఆర్ డిఓ అధికారులతో టెలీకానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జూన్, 5వ తేదీన పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని, ఏలూరు జిల్లావ్యాప్తంగా 4.50 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జిల్లాలోని 27 మండలాల్లో ఆయా శాఖల వారీగా మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. జెడ్పి ఆధ్వర్యంలో 74,790, డ్వామా ఆధ్వర్యంలో 60,750, డిఆర్డిఏ ఆధ్వర్యంలో 54,000, డిపివో ఆధ్వర్యంలో 33,750, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 33,750, విద్యాశాఖ ఆధ్వర్యంలో 27,000, మెప్మా ఆధ్వర్యంలో 25,000, హౌసింగ్ ఆధ్వర్యంలో 27,000, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 18,900, ఐడిడిఏ ఆధ్వర్యంలో 17,500, ఇలా మొత్తం 27 శాఖల ఆధ్వర్యంలో జూన్ 5వతేదీన 4.50 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా తీసుకున్నామన్నారు. సమీప నర్సరీల నుండి మొక్కలను తీసుకుని జూన్ 5వ తేదీన నాటేందుకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు.



మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలు, ట్రీ గార్డ్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. . మొక్కల నాటే కార్యక్రమంలో ప్రజలను ప్రధాన భాగస్వాములుగా చేయాలన్నారు. మొక్కలను నాటడంతోపాటు, వాటి పరిరక్షణకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

## -వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కే సుధాకర్ రెడ్డి



కొత్తపల్లి- పల్లె వెలుగు : ఈనెల 4 వ తేదిన నందికొట్కూరులో నిర్వహించే వెన్నుపోటు దినోత్సవాన్ని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేద్దాం అని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సోసైటీ మాజీ చైర్మన్ గౌరు ఉనార్థన్ రెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. ఎవరైన వాటిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. అందుకు నిరసనగా ఈనెల 4 వ తేదిన వెన్నుపోటు దినోత్సవంగా నందికొట్కూరు పట్టణంలో వైఎస్సార్సీపీ ఇన్చార్జీ ధార సుదీర్, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెండ్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అడవులు వన్య ప్రాణుల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి.



రుద్రవరం. జూన్ 03 పల్లె వెలుగు : అడవులు వన్య ప్రాణుల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని నంద్యాల ఎఫ్ డి పి టి కృష?మూర్తి అన్నారు. మంగళవారం నంద్యాల డిడి పిటి అనురాగ్ మీనా తో కలిసి రుద్రవరంలోని అటవీ క్షేత్రాధికారి కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటవీ క్షేత్రాధికారి కార్యాలయ ప్రాంగణంలోని నర్సరీ ప్రదేశాన్ని వారు సందర్శించి సిబ్బందికి నర్సరీలో మొక్కల పెంపకం గురించి సవివరంగా వివరించి తగిన సూచనలు ఇవ్వడం అయినది. నర్సరీలో అటవీ మొక్కలను పెంచుట ద్వారా అడవుల సంరక్షణ జరిగి అటవీ విస్తీర?ం పెంచుకునే అవకాశం ఉంటుంది అని, అడవులు వణ్య ప్రాణుల సంరక్షణ లో ప్రతి ఒక్కరూ నిబద్ధత గా పని చేయాలనీ సిబ్బందికి సూచించడం అయినది. ఈ కార్యక్రమంలో సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి, రేంజి ఆఫీసర్ శ్రీపతి నాయుడు, డిఆర్ఓ ముర్తుజావలి , అహోబిలం సెక్షన్ మరియు రుద్రవరం సెక్షన్ సిబ్బంది డి వని పెంట సెక్షన్ ఆఫీసర్ రామకృష?, సెక్షన్ ఆఫీసర్ మాబుఖాన్ ఎఫ్ ఎస్ ఓ డాగ్స్క్వాడ్, రుద్రవరం వేస్ట్ బీట్ ఆఫీసర్ సురేంద్ర గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.



# దివ్యాంగులకు, అస్వస్థులకు, వయోవృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు



సిరివెళ్ల పల్లె వెలుగు) సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో దివ్యాంగులకు, దీరకాలిక అస్వస్తులు, వయోవృద్ధులు రేషన్ సరుకులు పొందడంలో చింత లేదని వారి ఇంటి వద్దనే డీలర్లు అందజేస్తున్నారని కోటపాడు డీలర్ సుధా బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు కోటపాడు లోని స్థానిక రేషన్ డీలర్ సుధా బ్రహ్మానంద రెడ్డిదీరకాలం, అస్వస్థతో మంచానికే పరిమితమైన వారికి మరియు వయోవృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు..

# తిమ్మాపురం గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం



మహానంది జూన్ 03 పల్లె వెలుగు):- మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేపట్టినట్లు సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి,పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు కూడా సహకరించి తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.డ్రైనేజీ కాలువలలో చెత్తాచెదారం వేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

# ఉక్రెయిన్ మరో సంచలనం... రష్యాలో ఆ కీలక బ్రిడ్జి కూల్చివేత తమ పనే అని ప్రకటన

రష్యాకు అత్యంత కీలకమైన క్రిమియా వంతెనపై నీటి అడుగున జరిగిన పేలుడుకు తామే బాధ్యులమని ఉక్రెయిన్ భద్రతా సంస్థ (ఎస్‌బీయూ) సంచలన ప్రకటన చేసింది. ఈ దాడి కోసం 1,100 కిలోగ్రాముల పేలుడు పదార్థాలను ఉపయోగించినట్లు మంగళవారం వెల్లడించింది. ఈ ఘటనతో ఉక్రెయిన్, రష్యా మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి.

# గో బ్యాక్ జగన్

## తెనాలిలో దళిత సంఘాల నిరసనలు

తెనాలి పర్యటనలో వైసీపీ అధినేత జగన్‌కు దళిత సంఘాల నుంచి తీవ్రమైన నిరసనల సెగ తగిలింది. 'దళితులను పొట్టనబెట్టుకున్న రౌడీషీటర్లకు అండగా నిలుస్తావా? సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నావ్?' అంటూ ప్రజాసంఘాలు మండిపడ్డాయి. 'గో బ్యాక్ జగన్...' అంటూ పెద్దగా నినదిస్తూ నిరసన తెలిపాయి. తెనాలిలోని ఐతానగర్ సెంటర్‌కు వెళ్లే మార్గంలోనే ఎస్సీ సెల్ నాయకులు, ఇతర ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు నల్ల బెలూన్‌లు పట్టుకుని, నల్ల కండువాలు, చొక్కాలు ధరించి జగన్ తీరును నిరసించారు. ప్లకార్డులు చూపుతూ, బెలూన్‌లు ఎగురువేస్తూ జగన్ కాన్వాయ్‌కు అడ్డుగా దూసుకువెళ్లే ప్రయత్నం చేశారు. పోలీసులు రంగంలోకి దిగి వారిని అడ్డుకుని, చెదరగొట్టారు. తెనాలి మార్కెట్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకుడు ఉన్నం ధర్మారావు, దళిత సంఘాల నాయకుడు సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. తెనాలి వదిలి జగన్ వెళ్లిపోవాలంటూ నినాదాలు చేశారు. రౌడీషీటర్లకు మద్దతుగా ఎలా వస్తారంటూ ఆగ్రహించారు.



## టిడిపిప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం

## మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యేలు, కాటసాని రాంభూపాల్ రెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి



**చాగలమర్రి జూన్ 3 పల్లె వెలుగు** మహిళలకు రక్షణ కల్పించడంలో టీడీపీ ప్రభుత్వం విఫలమైందని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి వైఎస్సార్సీపి జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి లు అన్నారు. మంగళవారం తోడేండ్లపల్లి గ్రామంలో దీక్షిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్యాండిల్ వెలిగించి మౌనం పాటించారు. వైఎస్ఆర్సిపి పార్టీ తరపున బాధితులకు 2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. వైసిపి ప్రభుత్వంలో దిశా చట్టం అమలు కాగా ఈ చట్టం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసివేయడం దారుణమన్నారు. ఏ గ్రామంలో చూసినా బెల్ట్ షాపులు, ఉన్న పట్టించుకోవడం లేదన్నారు. ఇంటింటికి బియ్యం సరఫరా చేసే విధానం తీసివేసి రేషన్ షాప్ కు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో గంటల తరబడి రేషన్ షాపు వద్ద ప్రజలు వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. దీక్షిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చి పథకాలు అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. మహిళల పట్ల, చిన్నారుల పట్ల జరుగుతున్న అత్యాచారాలు పునరావతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బ్రహ్మానందరెడ్డి, జిల్లా పార్లమెంటు పరిశీలకులు కల్పనా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఎమ్మెల్సీ భాష, భూమా కిషోర్ రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, వైసిపి రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ బాబూలాల్, ఆళ్లగడ్డఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, చుండూరు వెంకటరమణ, సర్పంచి గోవిందయ్య, శ్రీనివాసులు, గణేష్, లక్ష్మిరెడ్డి, శేషు రమేష్, మండలంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యంత పారదర్శకంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ

### - దివ్యాంగులు, వృద్ధులు చౌక ధరల దుకాణాలకు రావొద్దు
### - ఇళ్లవద్దకే వారికి రేషన్ అందజేయడం జరుగుతుంది
### - జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 3 పల్లె వెలుగు** అత్యంత పారదర్శకంగా కార్డుదారులకు రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయడం జరుగుతోందని.. దివ్యాంగులు, 65 ఏళ్లుపైబడిన వ ృద్ధులు చౌక ధరల దుకాణాలకు రావొద్దని.. వారి ఇళ్లకే డీలర్లు వచ్చి సరుకులు అందజేస్తారని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. మంగళవారం విజయవాడలోని సీతారాంపురం ఎల్‌వీ శాస్త్రి వీధిలోని 65 ఏళ్లు పైబడిన కార్డుదారుని ఇంటికే డీలరు వెళ్లి సరుకులు అందించే ప్రక్రియలో జేసీ ఇలక్కియ పాల్గొన్నారు. అనంతరం 225 నంబరు రేషన్ దుకాణాన్ని తనిఖీచేసి, సరుకుల పంపిణీ స్థితిగతులను పరిశీలించారు. సమాచారంతో కూడిన డిస్‌ప్లే బోర్డులను, క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ ఇచ్చేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీలోగా కార్డుదారులకు సరుకులు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని.. అదేవిధంగా దివ్యాంగులు, 65 ఏళ్లుపైబడిన వ ృద్ధులకు అయిదో తేదీలోగానే ఇళ్లవద్దే రేషన్ అందించడం జరుగుతుందని, ఆందోళన చెందవద్దని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ పేర్కొన్నారు. జేసీ వెంట సర్కిల్ - 2 ఏఎస్‌వో వి.శ్రీనివాసులు, సెంట్రల్ తహసీల్దార్ ఎం.వెంకటరామయ్య, ఆర్ఐలు భగీరథ, మణికంఠ, కృష్ణ?, వీఆర్వోలు పాల్గొన్నారు.



## రేషన్ సరుకుల పంపిణీ లో రాష్ట్రం లో కర్నూలు జిల్లా ప్రథమ స్థానం

### జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



**కర్నూలు నంది పత్రిక......**రేషన్ సరుకుల పంపిణీ లో రాష్ట్రం లో కర్నూలు జిల్లా ప్రథమ స్థానం లో ఉందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు..జూన్ రెండవ తేదీ నాటికి ఎఫ్ పి షాపుల ద్వారా 2,42,975 మంది కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేసి రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు.ఎండియూ రేషన్ వాహనాల ద్వారా ఏప్రిల్ నెలలో రెండవ తేదీ నాటికి 1,10,574 మందికి, మే నెలలో రెండవ తేదీ నాటికి 1,29,218 కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయగా, ఈ నెలలో రేషన్ షాపుల ద్వారా 2,42,975 మంది కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గతంతో పోలిస్తే ఈ నెలలో రెట్టింపు కార్డుదారులకు ఎఫ్ పి షాపుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## గర్భవతుల పట్ల జాగ్రత్త వహించండి

### డాక్టర్ రంగలక్ష్మి



**సిద్ధవటం పల్లె వెలుగు జూన్ 3** పి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం, ఆశ వర్కర్లకు గరవేతుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సలహాలు సూచనలు తెలియజేశారు మండలంలోని పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ లో మంగళవారం ఆశా కార్యక ర్తలకు వైద్యాధికారి డాక్టర్ రంగ లక్ష్మి గరరే దాల్చిన మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సలహాలు సూచనలు అందజేశారు ఈ సందరరేగా మహిళా వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి మహిళకు వయస్సు, 21 సం. పూర్తి అయిన వెంటనే తల్లిదండ్రులు వివాహం చేయాలని చిన్న వయసులో వివాహం చేయడం వల్ల గరరే దాల్చినమహిళకు బిడ్డ ఎదుగుదల తక్కువ కావడం, తల్లికి సరైన అవగాహన లేకపోవడం వలన గరరే దాల్చిన మహిళలు పలు ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయన గరరే దాల్చిన ప్రతి మహిళ ప్రతినెల వైద్యుని సంప్రదించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించి ఆకుకూరలు పండ్లు, రక్త వ ృద్ధి కోసం ఐరన్ టాబ్లెట్స్ ప్రతి గరిణే తప్పనిసరిగా తీసుకోవాలని బిడ్డ ,బిడ్డ కు ఎడమ,3 సం,, ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, లక్ష్మీ నరసమ్మ, సూపర్వైజర్లు మౌలాలి, పద్మావతి, హెల్త్ అసిస్టెంట్, గట్టుపల్లి వెంకటసుబ్బయ్య ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## రాష్ట్రంలో మోడల్ కలెక్టరేట్‌గా తీర్చిదిద్దుదాం

### - పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యమిద్దాం
### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 3 పల్లె వెలుగు** ప్రజలకు పారదర్శకమైన సేవలందించడంతో పాటు పరిపాలన, పచ్చదనం, పరిశుభ్రత వంటి విషయాలపై ప్రత్యేక ద ృష్టిపెట్టి ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్‌ను మోడల్ కలెక్టరేట్‌గా తీర్చిదిద్దడంలో అధికారులు ప్రత్యేక ద ృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేపట్టాల్సిన సంస్కరణలు, ప్రాంగణం అభివ ృద్ధి, పచ్చదనం పరిశుభ్రతపై మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ పురాతన కాలం నాటి కట్టడమైన కలెక్టరేట్ భవనం సందర్శకులను ఎంతో ఆకట్టుకుంటోందన్నారు. ఒకప్పటి సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పడి నూరు వసంతాలు పూర్తిచేసుకున్న సందరగా ఏర్పాటుచేసిన స్తూపం సమాచారాన్ని ప్రజలకు మరింత తెలియజేసేలా రంగులతో తీర్చిదిద్ది అలంకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్తూపం చుట్టూ ఉన్న స్థలంలో ఔషధ మొక్కలు నాటి, సంరక్షించి, అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యంగా కలెక్టరేట్‌ను సందర్శించే ప్రజలకు అర్థమయ్యేలా విభాగాలు, అధిపతులకు దారిచూపుతూ సూచిక బోర్డులను ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన ద్వారం వద్ద కలెక్టరేట్‌కు సంబంధించిన లేఅవుట్ బోర్డును ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే కలెక్టరేట్ ప్రాంగణంలో నాటిన మొక్కలను సంరక్షించడంతో పాటు వ ృక్షాలకు సంబంధించిన పేర్లతో కూడిన బోర్డులను ఏర్పాటుచేయాలన్నారు. ఆవరణలో ఎక్కడా వర్షపు నీరు నిలిచిపోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు నాటాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ప్లాస్టిక్ వాడకుండా చూడాలని, దీనికి సంబంధించి ప్రజలను చైతన్యవంతులను చేసేలా చర్యలు తీసువాలన్నారు. రానున్న రోజుల్లో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ మిగిలిన జిల్లాలకు ఆదర్శవంతంగా ఉండేలా అభివ ృద్ధి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## మార్క్‌ఫెడ్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 3 పల్లె వెలుగు** మార్క్ ఫెడ్ ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జిల్లాస్థాయిలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ ప్రత్యేక సెల్‌లో మార్క్ ఫెడ్ ఏర్పాటు చేసిన స్టాల్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. ఈ సందరరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న సంక్షేమ అభివ ృద్ధి పథకాలపై ఈ ప్రత్యేక సెల్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. ముఖ్యంగా రైతులకు ఎరువుల కొరత లేకుండా బఫర్ గోడౌన్ లలో నిలువ చేయడం, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పంట కొనుగోలు చేయడం, కొనుగోలు చేసిన పంటలను ఆన్లైన్ యాప్ ద్వారా విక్రయాలు చేయటం, నాణ్యమైన పశుదాణా తయారీ, నంది గోల్డ్ బ్రాండ్ ద్వారా విక్రయాలు చేయటం చేయడం, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులను సరైన ధరలతో అందుబాటులో ఉంచడం తదితర సేవలను రైతులకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త సాకారం దిశగా ఔత్సాహికులను సరికొత్త ఆలోచనలతో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ సెల్ అవసరమైన సహాయసహకారాలు అందిస్తుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. స్టాల్ పరిశీలనలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, మార్క్‌ఫెడ్ ఎం.నాగమల్లిక ఉన్నారు

## రైతుల అవగాహన సదస్సు

**సిరివెళ్ల (పల్లె వెలుగు )** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు మరియు గోవింద పల్లె గ్రామాలలో వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ వారి ఆధ్వర్యంలో %జజ=జ జూవీూా×+చీ% (కౌలు రైతుల అవగాహన సదస్సు) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని పొలం కౌలుకు సాగు చేస్తున్న ప్రతి ఒక్క కౌలు రైతు తప్పనిసరిగా ఈ సిసిఆర్సి కార్డు ను తీసుకోవాలి అని, సిసిఆర్సి కార్డు తీసుకున్న కౌలు రైతులకు మాత్రమే పంట నమోదు చేసుకోవడానికి వీలవుతుంది అలాగే పంట బీమా ప్రీమియం చెల్లించుటకు వీలవుతుందనీ దీని ద్వారా రేపు పంట సాగు సమయంలో వాతావరణ పరిస్థితుల వల్ల ఏదైనా నష్టం సంభవించినచో ఇన్సూరెన్స్ వల్ల రైతులకు ఆర్థికంగా భరోసా ఉంటుందనీ అలాగే పంట కోసిన తర్వాత మార్కెట్లో సరైన ధర లేనిచో ప్రభుత్వం వారి ద్వారా మద్దతు ధరకే పంటను అమ్ముకోవడానికి వీలవుతుందనీ కావున కౌలుకి పొలం సాగు చేస్తున్న ప్రతి ఒక్క రైతు ఈ సి ఆర్ సి కార్డు ని తీసుకోవాల్సిందిగా తెలియజేశారు కార్యక్రమంలో కోటపాడు మరియు గోవింద పల్లె గ్రామ వీఆర్వోలు అయినా రసూల్ మరియు నరసింహుడు అలాగే వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



## రోటరీ ఆరోగ్య వేదిక వద్ద యోగ డే కార్యక్రమాలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 3 నంది పత్రిక** ఆళ్లగడ్డ లోని అహోబిల ప్రైమ్ రోటరీ ఆరోగ్య వేదిక వద్ద మంగళవారం యోగా డే కార్యక్రమాలను నిర్వహించారు. రోటరీ ఆరోగ్యం వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ సి.రామ్ గోపాల్ రెడ్డి, విశ్రాంత జిల్లా జడ్జి శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో యోగా, ప్రాణాయామం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందరరేగా ఆరోగ్య వేదిక వ్యవస్థాపకులు డా. రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా యోగాకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని ఇందులో భాగంగా ఈనెల 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాలను కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు.



# పేద లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవడానికి ముందుకు రావాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**ఆకివీడు చీఫ్ బ్యూరో జూన్ 3, పల్లె వెలుగు** పేదల ఇళ్ల నిర్మాణాల ప్రగతిని అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణచేసి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారులు మంగళవారం ఆకివీడు మండలం కుప్పనపూడి తాళ్లకోడు గ్రామాలలో పేదల గృహముల నిర్మాణము కొరకు 2019 ప్రభుత్వం పట్టాలిచ్చిన కాలనీ హౌస్ సైట్స్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గతంలో పేదల కొరకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాల్లో లబ్ధిదారులు నిర్మించుకున్నారా లేక వేరే వారు గృహములను నిర్మించుకున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయముగా లబ్ధిదారులు గ్రహములు వద్దకు వెళ్లి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారుని పేరున గృహము ఉందా లేదా అని పట్టాలను పరిశీలించారు. ప్రభుత్వం మధ్యతరగతి కుటుంబాలు సొంత ఇంటి కల నెరవేరడానికి అదనపు సహాయాన్ని అందిస్తుందని, పేద మధ్యతరగతి వర్గాలు చెందిన లబ్ధిదారులు గృహములు నిర్మించుకోవడానికి ముందుకు రావాలని అన్నారు. అధికారులు పేదలు గృహములు నిర్మాణములు ప్రగతిలో క్షేత్రస్థాయిలో నిరంతరము పర్యటించి ఇండ్ల నిర్మాణాలు ప్రగతిలో మంచి ఫలితాలను తీసుకురావాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు

ఈ సందర్భంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, టీములుగా ఏర్పాటు చేసిన తాహసిల్దార్ బృందాలు, రెవెన్యూ, హౌసింగ్ శాఖల అధికారులు ఉన్నారు.



# వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్ప్రెన్యూర్ గా ప్రోత్సాహం అందించండి

**డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు**

**2024-25 సం లో జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.17940 కోట్లకు గాను.. రూ.22937 కోట్ల మేర రుణాలు మంజూరుతో 127% ఆర్థిక ప్రగతి**

**2025-26 ఆర్థిక సం. జిల్లా క్రెడిట్ ప్లాన్ రూ 21739 కోట్లు లక్ష్యం**

**2025-26 ఆర్థిక సం. ఖరీఫ్,రబి పంట రుణాల లక్ష్యం 8798కోట్లు, మొత్తం వ్యవసాయ రుణాల లక్ష్యం 13286కోట్లు, ఎం ఎస్ ఎం ఈ రుణాల లక్ష్యం 4707 కోట్లు**

**విద్యా రుణాలు పెంచేందుకు స్పెషల్ డ్రైవ్సనిర్వహించండి**

**వైయస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో, జూన్ 3 : పల్లె వెలుగు** వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్ప్రెన్యూర్ గా అభివృద్ధి చెందేందుకు అవసరమైన పెట్టుబడుల కోసం స్వయం సహాయక సంఘాలకు ఎళ్లీళ సహకారం అందించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బ్యాంకు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (డీసీసీ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ ( డిఎల్ఆర్సి ) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఎళ్లీళ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రధానంగా స్వయం సహాయక సంఘాలలో ఒక సభ్యురాలుకైనా శిశు, కిషోర్ యోజన పథకాల ప్రయోజనాలను చేకూర్చే విధంగా లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు.జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత... పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర? ఆంధ్రప్రదేశ్ -2047 దిశగా వైఎస్ఆర్ జిల్లాను కూడా ముందుకు నడిపించాలన్నారు. అందుకుగాను.. "వైఎస్ఆర్ విజన్ యాక్షన్ ప్లాన్ 2024-29" ప్రకారం జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అన్ని రంగాల అభివృద్ధికి అపారమైన వనరులు ఉన్న ఆకాంక్ష జిల్లాను రాష్ట్ర, దేశ అభివృద్ధితో పాటు.. గ్లోబల్ ఎకానమీలో కీలక స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. డిఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్ ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి.. ఆర్థిక చేయుతనిచ్చి.. జిల్లాను ఆకాంక్ష జిల్లా లక్ష్య సాధనలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. వ్యవసాయ సాగుబడిని పెంచే అన్ని రకాల అధునాతన పద్ధతులకు అవరసమైన సాంకేతిక మౌలిక సదుపాయలను సమకూర్చుకునేందుకు రైతులకు అవసరమైన రుణాలను అందించేలా బ్యాంకర్లు ప్రోత్సహించాలన్నారు. అలాగే జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు.భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా కడప సమృద్ధి కార్యక్రమంలో భాగంగా.. జిల్లాలోని ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను, రైతులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్స్ గా ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్ధిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. అలాగే.. బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్టాండప్ ఇండియా", ముద్ర, గ్రామీణ ఖాదీబోర్డు, పీఎం స్వానిధి, పీఎం విశ్వకర్మ యోజన వంటి ప్రభుత్వ పథకాలతో పాటు.. పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. విద్యా రుణాలను పెంచేందుకు బ్యాంకులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు.ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు



అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముందుగా.. జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్దనం... డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 2024 మార్చి 31వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.17940 కోట్లకు గాను.. రూ.22937 కోట్ల మేర రుణాలు మంజూరు చేసి 127% ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సం. లో ఖరీఫ్,రబీ పంట రుణాల లక్ష్యం రూ 8798 కోట్లు కాగా, వ్యవసాయ రుణాలు, వ్యవసాయ మౌలిక వసతుల కల్పన కోసం రూ 13286 కోట్ల రుణాలు లక్ష్యమని తెలిపారు.అలాగే ఎం ఎస్ ఎంఈ మైక్రో స్మాల్ మీడియం పరిశ్రమల అభివృద్ధి కోసం రూ 4707 కోట్లు రుణాలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రయారిటీ సెక్టార్ కింద రూ 17603 కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకోగా,నాన్ ప్రయారిటీ సెక్టార్ కింద రూ 4136 కోట్లు నిర్దేశించుకున్నట్లు తెలిపారు. మొత్తం జిల్లాలో 2025-26 ఆర్థిక సం. గాను జిల్లా క్రెడిట్ ప్లాన్ రూ 21739 కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు అనంతరం 2025-26 జిల్లా క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ రాజేష్ కుమార్, కెనరా బ్యాంకు ఏజిఎం అరుణ జ్యోతి, ఎస్బిఐ ఎజిఎం కృష? కిషోర్, యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సీఈఓ రాజమ్మ, డిఆర్డీఏ ఇంచార్జి పిడి,ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి,, మెప్మా పిడీ కిరణ్ కుమార్,మైనారిటీ కార్పోరేషన్ ఈడీ డా. వి.బ్రహ్మయ్య, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన అధికారిణి సుభాషిణి,పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా,డి ఐ ఎ జిల్లా కోఆర్డినేటర్ ఎస్వి రమణ,వివిధ బ్యాంకుల జిల్లా మేనేజర్లు, ఆర్.ఎం.లు, సిక్కి కో.ఆర్డినేటర్లు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి ఫోటో పెట్టాలి

### చాగలమర్రి మండల బిజెపి కన్వీనర్ పొన్నంపల్లి చంద్ర మౌళి




**పల్లె వెలుగు చాగలమర్రి న్యూస్** ప్రభుత్వ కార్యాలయాల్లో,రేషన్ కార్డులపై,ఎన్టీఆర్ వైద్య సేవ (ఆరోగ్య శ్రీ ) కార్డ్స్ పై రేషన్ షాపుల్లో ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి అని రాష్ట్ర ప్రభుత్వానికి, అన్ని ప్రభుత్వ విభాగల అధికారులకి చాగలమర్రి బిజెపి మండల అధ్యక్షుడు పొన్నంపల్లి చంద్రమౌళి కోరారు.ప్రధాని భారత రాజ్యాంజ హెూదా కలిగిన వ్యక్తులు ఫోటో ప్రభుత్వ కార్యాలయాల్లో ఖచ్చితంగా ఉండాలి,వాళ్ళ ఆధారంగా ప్రభుత్వాలు,ప్రభుత్వ కార్యాలయాలలు నిర్వహించబట్టి 11 సంవత్సరాలు పూర్తి కావస్తున్నది. కావున ప్రధానమంత్రిని గౌరవించే బాధ్యత మన అందరిపైనా ఉంది , కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల కావాలి అంటే ప్రధాన మంత్రి మోడీ సహాయ సహకారాలు అవసరం , భారత రాజ్యంగ ప్రకారం ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండాలి కాని ఉండడం లేదు,కావున అన్ని ప్రభుత్వ విభాగల కార్యాలయాల్లో, రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఉండే విధంగా చూడాలని చాగలమర్రి మండల బిజెపి కన్వీనర్ పొన్నంపల్లి చంద్రమౌళి సంబంధిత అధికారులకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మంత్రి సీతక్క పెద్ద మనసుకు మల్లంపల్లి బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఫిదా




**- జేడీ మల్లం పల్లి మండలాలుగా నామకరణం**

**- గత ప్రభుత్వం విస్మరించిన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే మల్లం పల్లి మండలం ఏర్పాటు**

**- మల్లం పల్లి మండలం కోసం ప్రభుత్వం లో ఉండి సాధించకపోయిన జగదీశ్ గారి మరణం అనంతరం ఆయన పేరుతో జేడీ మల్లం పల్లి మండలం గా ప్రకటించిన ప్రజా ప్రభుత్వం**

**తమ అభిమాన నాయకుడు కుసుమ జగదీష్ జ్ఞాపకార్థం ఆయన పేరు మీద జేడీ మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా మంత్రి సీతక్కకు పాదాభివందనము చేసిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు**

**పాదాభివందనం చేసే ప్రయత్నం చేసిన కార్యకర్తను నివారించిన మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 3 ( పల్లె వెలుగు)** తమ 15 సంవత్సరాల ఆకాంక్ష అయినా మల్లం పెల్లి మండలాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా, తమ అభిమాన నాయకుడైన జగదీష్ గారి పేరు మీద మండలాన్ని ఏర్పాటు చేసినందుకు సీతక్కకు రుణపడి ఉంటామని వెల్లడించిన టిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరికి సాధ్యం కానీ మండల ఏర్పాటను సీతక్క నెరవేర్చి చూపించాలని మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన టిఆర్ఎస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లాలో తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు....**జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో తాగునీటి సరఫరా అంశంపై ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు,మున్సిపల్ కమిషనర్ లు, ఈ వో ఆర్డీ లు తదితరులతో కలెక్టర్ టెలి కానారేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటికి సంబంధించి జూలై మాసం వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి, జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవో లు, మున్సిపల్ కమిషనర్ల ను అడిగి తెలుసుకున్నారు.. డివిజన్ లో ఎన్ని హ్యాబిటేషన్ లు ఉన్నాయి? సమస్యాత్మకంగా ఎన్ని హ్యాబిటేషన్ లు ఉన్నాయి? ఎన్ని హ్యాబిటేషన్ లలో నీటి సంబంధిత పథకాలు సక్రమంగా పని చేస్తున్నాయి? ఎన్ని హ్యాబిటేషన్ లలో నీటి సంబంధిత



పథకాలు సరిగా పని కావడం లేదనే విషయాలను వెరిఫై చేసుకోవాలని కలెక్టర్ ఆర్డీఓ లను ఆదేశించారు..మండలాల వారీగా ఎంపిడిఓ లు కూడా సంబంధిత అధికారులతో సమీక్ష లు నిర్వహించుకుని తాగునీటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్తికొండ డివిజన్ కి సంబంధించి ఆస్పరి మండలం జోహరాపురం గ్రామంలో ప్రజలు మురుగు నీరు ఉపయోగిస్తున్నారనే ప్రతికూల వార్త వచ్చి చాలా రోజులు అయిందని, ఆ గ్రామాన్ని సందర్శించి వెంటనే నివేదిక సమర్పించాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిపిఓ లను ఆదేశించారు... ఆదోని సబ్ కలెక్టర్ డివిజన్ లో ఈ విధంగా హ్యాబిటేషన్లు ఉన్నాయి, సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ లు ఎక్కడెక్కడ ఉన్నాయి, అవి ఎక్కడ పని చేస్తున్నాయి, ఎక్కడ పని చేయడం లేదు , ఎస్ ఎస్ ట్యాంక్ ల ద్వారా ఎంతవరకు నీరు వచ్చే అవకాశం ఉంది, హ్యాండ్ పంప్ లు ఎన్ని పని చేస్తున్నాయనే వివరాలను కలెక్టర్ కు వివరించారు.. ఇదే విధంగానే సంబంధిత అధికారులు యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకుని అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.. సిపిడబ్ల్యూఎస్ స్కీమ్ కి సంబంధించిన రిపేర్ లు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు... తాగునీటి సమస్యలకు సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాల పై ఎంపిడిఓ లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ లతో కలెక్టర్ సమీక్షిస్తూ సమస్యలు పరిష్కరించారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు... టెలి కానారేన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ నాగేశ్వరరావు, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, అన్ని మండలాలు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు..

# సి.ఎం. ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకము దరఖాస్తు చేసుకోండి

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 3 :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తము " సి.ఎం. ఓవర్సీస్ స్కాలర్షిప్ పదకము ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టరల్ స్టడీస్ కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్ మరియు సింగపూర్ దేశాలలో చదువుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 01. జనవరి. 2025 నుండి 30. జూన్ 2025 కాలంలో (స్ప్రింగ్ సీజన్) అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు డబ్ల్యూ డబ్ల్యూ .తెలంగాణాపాస్. సి జి జి .గవర్నమెంట్.ఇన్ వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవలెను. ఆన్ లైన్ నందు సమర్పించిన దరఖాస్తు మరియు జత పత్రాలు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, ములుగు కార్యాలయములో సమర్పించవలెను. దరఖాస్తులు ఆన్ లైన్ నందు దివి. 30-06-2025 సా.5.00 గం. ల వరకు నమోదు చేసుకొనవలెను. వివరాలకు మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయం, ములుగు, రూం.నెం:6, సంక్షేమ భవన్, ములుగు నందు ఫోన్ నం.9989661146. సంప్రదించగలరు,

# పాక్ నిజస్వరూపంపై భారత పోరాటం: బలూచిస్థాన్ నేత బహిరంగ లేఖ

భారతదేశం పాకిస్థాన్ నిజ స్వరూపాన్ని ప్రపంచానికి తెలియజేయడంలో నిలకడగా, దృఢంగా వ్యవహరిస్తోందని, దీనికి బలూచ్ ప్రజలు ఎంతగానో రుణపడి ఉంటారని ప్రముఖ బలూచ్ ఉద్యమకారుడు మీర్ యార్ బలోచ్ పేర్కొన్నారు. దాదాపు 6 కోట్ల మంది బలూచ్ ప్రజలు భారతదేశానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆయన అన్నారు. బలూచిస్థాన్ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న పలు బృందాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ కార్యకర్త, భారత్ చేస్తున్న ప్రయత్నాలను మనసూార్తిగా అభినందించారు. పాకిస్థాన్ ఉగ్రవాద వైఖరిని ఎండగట్టేందుకు భారత్ వివిధ దేశాలకు బృందాలను పంపిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ చేస్తున్న సరిహద్దు ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టేందుకు భారత అఖిలపక్ష పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు చేస్తున్న ప్రయత్నాల్లో బలూచిస్థాన్లో జరుగుతున్న మారణహెూమాన్ని కూడా చేర్చాలని మీర్ యార్ బలోచ్ మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన భారత ప్రతినిధి బృందాలకు ఒక బహిరంగ లేఖ రాశారు. పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాలను అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టడంలో భారత ప్రభుత్వం చూపుతున్న చొరవ, బలూచ్ ప్రజలకు నైతిక స్థైర్యాన్ని ఇస్తోందని ఆయన అన్నారు. తమ ప్రాంతంలో జరుగుతున్న పరిణామాలపై ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించడంలో భారత్ పాత్ర కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. దశాబ్దాలుగా బలూచ్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి ఆకాంక్షలను భారత్ అర్థం చేసుకుని, వారికి పోరాటంలో పరోక్షంగా మద్దతు పలకడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు. తమ సహజ వనరులను కొల్లగొడుతూ, తమ హక్కులను కాలరాస్తున్న పాకిస్థాన్ ప్రభుత్వ విధానాలపై బలూచ్ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇటువంటి క్లిష్ట సమయంలో భారతదేశం తమకు అండగా నిలవడం గొప్ప విషయమని ఆయన వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో కూడా పాకిస్థాన్ విషయంలో భారతదేశం ఇదే విధమైన దృఢ వైఖరిని కొనసాగించాలని తాము కోరుకుంటున్నట్లు సదరు బలూచ్ కార్యకర్త ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతమైన, దార్శనిక నాయకత్వంలో భారతదేశం 140 కోట్ల మంది పౌరులను సామరస్యపూర్వక, విభిన్న దేశంగా ఏకం చేసిందని ఆయన ప్రశంసించారు. "మోసపూరిత, కుటిల శత్రువైన పాకిస్థాన్, మతాన్ని ఆయుధంగా ఉపయోగించి భారత్, బలూచిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి నిరంతరం ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నాలు విఫలమయ్యాయి" అని ఆయన తెలిపారు. "గత ఏడు దశాబ్దాలుగా భారత్, బలూచిస్థాన్ ఒకే ఉమ్మడి శత్రువు యొక్క మత తీవ్రవాదం వల్ల నష్టపోయాయి. మన శత్రువు ఒక్కటే అయినప్పుడు, మన జాతీయ ప్రయోజనాలు ఒకేలా ఉన్నప్పుడు, మనం వేర్వేరుగా పోరాడటం కంటే పరస్పరం మద్దతు ఇచ్చుకోవాలి.

# సరూర్నగర్ మైనర్ బాలికపై అత్యాచారం కేసు: నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగారం

హైదరాబాద్ నగరంలోని సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి రంగారెడ్డి జిల్లా కోర్టు కఠిన శిక్ష విధించింది. ఈ దారుణానికి పాల్పడిన దర్శనం నాగరాజు అనే వ్యక్తికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళితే, సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామచంద్రాపురానికి చెందిన నాగరాజు, అబ్దుల్లాపూర్మెట్లో నివాసం ఉంటూ తాపీమేస్త్రిగా పనిచేస్తున్నాడు. ఇతను 2024లో సరూర్నగర్ ప్రాంతానికి చెందిన ఒక మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి తన వెంట తీసుకెళ్లాడు. ఆ తర్వాత పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు సరూర్నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో చట్టంతో పాటు బాల్య వివాహాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడు నాగరాజును అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తును విచారణాధికారి సైదిరెడ్డి వేగంగా పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ను దాఖలు చేశారు.

# 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదు

**వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారు**
**కార్డుదారులకు సరుకుల పంపిణీ వేగవంతంగా పూర్తి చేయాలి**
**రేషన్ సరుకుల పంపిణీలో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదు**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, పల్లె వెలుగు ....రేషన్ సరుకుల కోసం 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదని, వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. మంగళవారం ఆర్డీవోలు, తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఎఫ్ పి షాపుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ టెలి కానారేన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదు అని, వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వచ్చి సరుకులు అందిస్తారు అని గ్రామాల్లో ప్రచారం చేయించాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆ దేశించారు..సెక్రటేరియట్ సిబ్బందితో చెప్పించాలని, అలాగే గ్రామాల్లో టాం టాం వేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉదయం 8 గంటలకు ఎఫ్ పి షాపులను తప్పనిసరిగా ఓపెన్ చేయించాలని, తద్వారా పనులకు వెళ్ళే వారు ఉదయమే వచ్చి సరుకులు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు..కార్డుదారులకు రేషన్ సరుకుల పంపిణీ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు. సరుకుల పంపిణీలో కర్నూలు డివిజన్ వెనుకబడి ఉందని, పురోగతి చూపించాలని కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు అలాగే మండలాల వారీగా ఓర్వకల్, మద్దికెర, ఆదోని, కర్నూలు అర్బన్, సి బెళగల్, క ృష?గిరి మండలాలు సరుకుల పంపిణీలో వెనుకబడి ఉన్నాయని, వేగవంతంగా పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు. మద్దికెర మండలంలో సరుకుల పంపిణీ లో పూర్తిగా వెనుకబడి ఉండడంపై సివిస్ డిటి కి షో కాజ్ నోటీస్ జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.తహసీల్దార్లు రేషన్ షాపులు తిరిగి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ఆదేశించారు..సచివాలయ సిబ్బంది ఒకరిని సచివాలయానికి ఒక నోడల్ ఆఫీసర్ గా నియమించాలని




కలెక్టర్ ఆదేశించారు. మొదటి 5 రోజులు తహసీల్దార్లు ప్రతి రోజు ఎఫ్ పి డీలర్లతో సమీక్ష చేయాలని సూచించారు..రేషన్ సరుకుల పంపిణీలో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని, ఫిర్యాదులు వస్తే డీలర్ల మీద చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు..జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తేదీ లోపు 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారుల ఇంటి వద్దకే వెళ్లి సరుకుల పంపిణీ పూర్తిచేయాలన్నారు.. ఆ మేరకు తహసీల్దార్లు, పౌరసరఫరాల అధికారులు చర్యలు తీసుకోవాలని జేసి ఆదేశించారు. టెలికానారేన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, డీఎస్ఓ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం ముందస్తుగా ప్రత్యేక పారిశుధ్య



మల్కాజిగిరి పల్లె వెలుగు 03: కమిషనర్ జిహెచ్ఎంసి ఆదేశానుసారము ఫ్రీ మాన్సూన్ శానిటేషన్ డ్రైవ్ ( ముందస్తు వర్షాకాలం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు) ప్రతి వర్డ్ యందు 3 రోజులు 3,4,5 చేపట్ట వలసిందిగా ఆదేశించినారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్కిల్ 28 మల్కాజిగిరి ఫ్రీ మాన్సూన్ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం 136 నేరేడ్మెట్ డివిజన్ యందు ప్రారంభించుట జరిగినది. ఇట్టి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా వర్షాకాలం రాబోవు చున్నందున ముందస్తుగా రోడ్ల కు ఇరువైపులా ఇసుక మట్టి రాకుండా భూగర్ డ్రైనేజీ నాలాలో మట్టి పేరుకొని పోకుండా మరియు పేరుకుని పోయిన చెత్తాచెదారం తొలగించుట మరియు పబ్లిక్ ప్లేసెస్ వద్ద పార్కుల వద్ద పారిశుద్ధ్యం కలిగి ఉండాలని ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. కార్యక్రమములో 136 డివిజన్ యందు (3) రోజుల ముందస్తు వర్షాకాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం ద్వారా వార్డులోని వివిధ ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తచెదారాలను తొలగించుట జరుగుచున్నదని అందుకు తేదీ 3,4 ,5 రోజులలో సామూహిక గ్యాంగ్ వర్క్ ద్వారా కార్యక్రమం నిర్వహించుట జరుగుతున్నదని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి రాజు తెలిపినారు. నేటి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ద్వారా డిఫెన్స్ కావాలని నేరేడ్మెట్ లో కార్యక్రమము నిర్వహించుట జరిగినదని కార్యక్రమంలో సుమారు 50 మంది కార్మికులు ముగ్గురు ఎస్ ఎఫ్ ఏ శాలరీ సూపర్వైజర్ తదితరులు పాల్గొని పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినారు రోడ్ల పైన భవన నిర్మాణ వ్యర్ధ శిధిలాలను వేసినట్లయితే రూపాయల 25 వేలు జరిమానా విధించబడునని తెలిపినారు రోడ్ల పైన కాలనీలను ఓపెన్ ప్లాట్లను మట్టి కుప్పలు వేసినట్లయితే వర్షాకాలం సందరరేగా అట్టి మట్టి డ్రైనేజీలోకి పోవుట మరియు చెరువులు, కుంటలులకు కొట్టుకొని పోవుట వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపినారు. అందుకు భవన నిర్మాణ శిధిలాలు తొలగించుటకు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నెంబర్ 1800 120 1159 వారికి తెలియపరచినట్లయితే మీ భవన నిర్మాణ వ్యర్ధలను తొలగించుదురు అని అందుకు మినిమం చార్జెస్ వర్తించునని తెలిపినారు వ్యర్థాల ద్వారా టైల్స్ మరియు ఫ్లేవర్ బ్రిక్స్ తదితరాలు వాటితో తయారు చేయుటకు ఉపయోగించుదురని అందుకు ప్రత్యేకమైన విభాగం ద్వారా పనులు చేపట్టినట్లు తెలిపినారు విచ్చలవిడిగా భవన వ్యర్థాలను వేసినట్లయితే వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతాయని వర్షాకాలంలో చెరువులో కుంటలులకు వెళ్తుందని మరియు పట్టణమంతా అపరిశుభ్రంగా కనిపిస్తున్నదని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అని నిర్మాణాలు చేపట్టేవారు భవన నిర్మాణ వ్యర్థ శిధిలాలను తొలగించుటకు సి అండ్ డి కన్స్ట్రక్షన్ అండ్ డెమోషన్ వారి ద్వారా వ్యర్థాలను తొలగించుకొని పట్టణ పరిశుభ్రతకు సహకరించవలసిందిగా కోరినారు. కార్యక్రమంలో శ్రీ డిప్యూటీ కమిషనర్ జీ. రాజు శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్ మరియు నరేందర్ బాలమణి రాజేశ్వరి ఎస్ఎఫ్ఏ, జాన్సుందర్,యాదగిరి శాలరీ జవాన్ తదితరులు పాల్గొని నేరేడ్మెట్ డంపింగ్ యార్డ్ మరియు తహ తహసిల్దార్ కార్యాలయ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచిన్నారు.



# మేడారం మహా జాతర శాశ్వత పనులు చేపట్టాలి.







**అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.**
**భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి.**
**సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలి.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 3 ( పల్లె వెలుగు .) వచ్చే సంవత్సరం (2026)లో జరగనున్న మేడారం మహాజాతను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. జిల్లా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాబోతున్నందున ప్రక ృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరను, భారీ వర్షాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో జరిగిన మహా మేడారం జాతర సందరరేగా పనిచేసిన జిల్లా అధికారులు నేటికీ జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, జాతర అనుభవాలను ద ృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 33 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రానున్న రోజులలో జాతరలో శ్వాశత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ముఖ్యంగా జాతర సమయంలో మేడారంలోని పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం మంచినీటిని సరఫరా చేయాలని, గద్దెల ప్రాంతంలో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, భక్తులు సులభతరంగా దర్శనాలు ముగించుకునే విధంగా క్యూ లైన్ లు, వాటి పై షేడ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే ఉన్న కారణంగా గ్రామాలలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీరు ప్రవహించే కాలువల లోని గుర్రపు డెక్క మొక్కలను తొలగించాలని తెలిపారు. గత వర్షాకాలంలో జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రాణాలతో సిద్ధం చేసుకుని పలు చర్యలు తీసుకోవడంతో ఏలాంటి ప్రాణాలు నష్టం జరగలేదని అన్నారు. జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం వరకు గల జాతీయ రహదారి ఇరువైపుల గల చెట్లను అటవీ శాఖ, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షించాలని, అందులో బలహీనమైన చెట్లను గుర్తించి వాటిని తొలగించాలని సూచించారు. జిల్లాలోని లోతట్టు గ్రామాలు, ప్రాంతాలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని, ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడే వరద ప్రభావంతో రహదారులు దెబ్బతినకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, పూరిత పరిస్థితులలో ప్రజలకు త్రాగునీరు, ఆహారం పంపిణీపై ద ృష్టి సారించాలని తెలిపారు. గత అనుభవాల ద ృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వర్షాకాలంలో ఏర్పడే ఆకస్మిక వరదలకు రక్షణ చర్యలు చేపట్టాలని, వరద ప్రభావిత రహదారులు, వంతెనల రక్షణకు ప్రత్యేక కార్యచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని, లైవ్ జాకెట్స్, చిన్న పడవలు, తాళ్లు, కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గతంలో అనుభవాలను ద ృష్టిలో ఉంచుకొని జిల్లాలోని కటాఫ్ గ్రామాలను గుర్తించి ప్రజలను అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, 3 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని కటాఫ్ గ్రామాలు, హాబిటేషన్ లలో ప్రభావిత ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలు, తీసుకునే చర్యలపై నివేదిక రూపొందించి ఈ నెల 30వ తేదీలోగా అందించాలని తెలిపారు. పశువుల రక్షణపై ద ృష్టి సారించడంతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. వాగుల సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలకు అప్రమత్తత చర్యలపై అవగాహన కల్పించాలని, రెవెన్యూ, పోలీస్, పంచాయితీ శాఖల అధికారులు టీం గా పని చేయాలని, గ్రామాలలో శిథిలావస్థలో ఉండి కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించాలని, గ్రామానికి ఒక బ ృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభావిత హాబిటేషన్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలలోని పాఠశాలలు, రైతు వేదికలకు తరలించాలని, త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించాలని, క్లోరినేషన్, బ్లీచింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తెలిపారు. గోదావరి, జంపన్న వాగు వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు ఏర్పాట్లపై అందరిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రెస్క్యూ బ ృందాన్ని సిద్ధం చేయాలని, ఎవరు చేపలు పట్టకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మండలాలలో 3 నెలలకు సరిపడా సరుకులు తీసుకోవాలని, ఏజెన్సీ ఏరియాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జూన్, జులై, ఆగస్టు నెలలో చౌక ధరల దుకాణాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రోడ్లు రహదారులు, వంతెనల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో భారీ వర్షాలతో పంట నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరద ప్రవాహాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజల రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని, అన్ని శాఖల అధికారులతో గ్రూపు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తప్పుడు సమాచారాలు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ భరోసా ఇవ్వాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఓ ఆర్ ఎస్, యాంటీబయోటిక్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా విధులలో బదిలీల ప్రణాళిక తయారుచేసి అందించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ఫాగింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకోవాలని, టెస్టింగ్ కిట్స్ సమకూర్చుకోవాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కోసం బ ృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో జిల్లాలో ఏర్పడే ప్రక ృతి వైపరీత్యాల పరిస్థితులలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేసి ప్రజలకు భరోసా అందించాలని తెలిపారు.

**భారీ వర్షాలను, మేడారం మహా జాతర** జిల్లా యంత్రాంగం సవాల్ గా స్వీకరించి అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో మహిళ నాయకుల సమావేశం:సహచర రాష్ట్ర మహిళల తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు 03: మన ఊరి న్యూస్ ప్రతినిధి జూన్ 2: భవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీత అధ్యక్షతనత టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేత ృత్వంలో జరిగిన మహిళ నాయకుల సమావేశం లో మేడ్చల్ మల్కాజగిరి జిల్లా మహిళ ప్రెసిడెంట్ రాజనుల్ల లక్ష్మీ మరియు సహచర రాష్ట్ర మహిళల తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి. ఇటీవల గాంధి భవన్ లో జరిగిన పరిణామాల పై విశ్లేషించటం జరిగింది. సీనియర్ మహిళలకు గౌరవం ఇస్తూ తప్పకుండా అవకాశం కల్పిస్తారు అని హామీ ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి మహిళ పదవులపై నిర?యం తీసుకుంటాం అని చెప్పారు. కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికీ మన పార్టీ లో సముచిత స్థానం లభిస్తుంది అవకాశం అన్నారు. రాజకీయాలలో ఓర్పు సహనం ముఖ్యమైన విలువలు. పీఏసీ కేబినెట్ స్థాయి లో మహిళల కు సముచిత స్థానం కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. మహిళ కాంగ్రెస్ నీ మరింత బలోపేతం చేయటం కోసం మహిళలు అందరం కలిసి కట్టుగా పార్టీని బలోపేతం చేస్తాం అని మహిళ నాయకురాలు అన్నారు. చింతల నిర్మల రెడ్డి ఎం ఏ బి. ఈడి. తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్.

## ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో గౌరవ మాజీ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారి జన్మదిన వేడుకలు



పల్లె వెలుగు జహీరాబాద్: గౌరవ మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే మాణిక్ రావు గారు, కేక్ కట్ చేసి గులాబీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా గౌరవ శాసనసభ్యులు శ్రీ కొన్నింటి మాణిక్ రావు గారు మాట్లాడుతూ ... ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారి వెన్నంటి నడిచిన నిజమైన, నికార్సైన గులాబీ సైనికుడు హరీష్ గారని అన్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న గొప్ప నాయకుడు హరీష్ రావు గారని కొనియాడారు. భారత రాష్ట్ర సమితి పార్టీ పార్టీ వెన్నెముక, కష్టకాలంలో నిలుస్తూ.. ప్రజల తరపున పోరాడుతున్న యోధుడు హరీష్ రావుగారని అన్నారు. 14 ఏండ్ల సుదీరె పోరాటం, 10 ఏండ్ల ప్రభుత్వ పాలనలో నీటి పారుదల, ఆర్థిక మంత్రిగా వారు రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారు. చరిత్రలో నిలిచిపోయే కాళేశ్వర ప్రాజెక్టు సాకారంలో కేసీఆర్ గారితో పాటు హరీష్ గారు శ్రమ, క ృషి మరువలేనిదని అన్నారు. హరీష్ రావు గారు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో , సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు, ముఖ్యమంత్రిగా తిరిగి కేసీఆర్ గారిని చేయడంలో హరీష్ రావు గారి నాయకత్వాన్ని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ,మాజి మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరు రాథోడ్ ,యువ నాయకులు మిథున్ రాజ్ ,చిన్న రెడ్డి,వెంకట్, నర్సింహ రెడ్డి,ఇబ్రహీం, దేవదాస్,గణేష్, సురేష్ ,నరేష్ రెడ్డి,జాకీర్,అశోక్ రెడ్డి,ఇమ్రాన్ ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విత్తనాలు విక్రయ షాపులను తనిఖీ చేసిన అధికారులు



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 3 : వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ సంయుక్తంగా మంగళవారం గోవిందరావుపేట మండలంలోని పసర చల్వాయి మరియు గోవిందరావుపేట గ్రామాల్లో విత్తన విక్రయం చేస్తున్నటువంటి షాపులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందరరేగా గోవిందరావుపేట మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కంపల్సరీ ఆతీక ృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన పిమట రసీదు తీసుకొని అట్టి రసీదుని పంట కాల మొత్తం కూడా భద్రపరుచుకోవాలని అదేవిధంగా విత్తన విక్రయ షాపు యజమానులు కంపల్సరీ బిల్స్ ఇవ్వాలని ఆ బిల్లుపై ప్లాట్ నెంబర్ మరియు ఎక్స్పైరీ డేట్ మెన్షన్ చేసి సంతకం చేసి ఇవ్వవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఇట్టి తనిఖీలలో టాస్కోర్స్ సిఐ రమేష్, గోవిందరావుపేట ఎస్సై కమలాకర్ మరియు గోవిందరావుపేట మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.



# కృష్ణ లీల-1

బంధు మహంతి అతని భార్య, ఇద్దరు మగపిల్లలు భోజనం చేయక 2 రోజులు అయ్యింది. వర్షాలు లేక, కరువుకు బలి అయిన పేద కుటుంబం అతనిది. ఒడిషాలోని కటక్ మరియు బాలాసోర్ మధ్య వున్న జాజ్పూర్ లో భిక్షమెత్తుకొని, వచ్చిన కొంత అన్నాన్ని పిల్లలకు పెట్టి తాను, తన భార్య ఇంకా మిగిలివున్న చెట్ల యొక్క ఆకులు తింటూ బ్రతుకుతున్నాడు బంధు మహంతి. భార్య కంట తడిపెట్టినప్పుడల్లా బంధు ఇలా అనేవాడు.. "ఏడ్చకు. నాకు పురి నగరంలో ఒక ధనవంతుడైన స్నేహితుడున్నాడు. చాలా మంచివాడు. ఎవరు ఏ సహాయం అడిగినా అతను కాదనడు. మనకూ అతను సహాయం చేస్తాడులే" ఒకరోజు భార్య "మనం మీ స్నేహితుడి దగ్గరికెళ్ళి మన దీనావస్థను చెప్పుకొందాం. ఇంకా ఆలస్యం చేస్తే పిల్లలు చనిపోతారు" అంటే బంధు మహంతి భార్య పిల్లల్ని తీసుకొని 144 కి.మీ. దూరం లో వున్న పురి నగరానికి బయలుదేరాడు. మధ్య దారిలో అడవి వస్తుంది. 1530 వ సంవత్సరంలో నాలుగురోజులు కాలినడకన ప్రయాణించి బంధు మహంతి పురి నగరం చేరాడు. రాత్రి అయ్యింది. "ఇపుడు నా స్నేహితుడు నిద్ర పోతుంటాడు. నిద్రా భంగం చేయడం మంచిది కాదు. ఉదయం ఆయన ఇంటికి వెళదాం" అన్నాడు బంధు. ఆమె సరే అంటూనే "ఇపుడు పిల్లలకు తినడానికేమీ లేదు. వాళ్లు ఆకలికి ఏడుస్తున్నారు" అని అంటే అపుడు బంధు "చూడు, మనం ఇపుడు పురి జగన్నాథుడి మందిర ప్రాంగణంలోవున్నాం. గుడి తలుపులు మూసేసారు అయినా ఒకసారి ఆ తలుపులనే చూసి వద్దాం" అంటూ భార్యా పిల్లల్ని తీసుకొని ద్వారం బయటే నిలబడి క ృష? భగవానుడిని ప్రార్థించాడు. ఆరాత్రి అతను చేసిన ప్రార్థన ఎంత గొప్పదంటే సమస్త పురాణాల సారమంతా అందులో వుంది: "ప్రభూ, నేను నీ భక్తుడిని. నీవు తప్ప నాకు ఎవరు దిక్కు? నేను కటిక పేదవాడిని. నేను ఆకలితో వున్నాను. అయినా నాకు బాధ లేదు. కానీ నా భార్య, పిల్లలు ఆకలితో మరణిస్తారేమో. నేను ఇన్ని రోజులూ నా భార్యకు.. 'నాకో స్నేహితుడున్నాడు, అతను మనకు సహాయం చేస్తున్నాడు' అని చెపుతూ వస్తున్నాను. కానీ ఆమెకు తెలియదు నీవే ఆ స్నేహితుడని. ఇపుడు వాళ్ళ ఆకలి తీరలేదు, ఏ సహాయం అందలేదు అనుకో, ఆమెకు నీవు వున్నావు అనే విశ్వాసం పోతుంది. నేనది భరించలేను. నా మాటలు నమ్మి నీమీద నమ్మకం పెట్టుకొన్న ఆమెను నిరాశ పరచొద్దు. నీవు వున్నావు, నీవు ఇదంతా చూస్తున్నావు. ఇది నా నమ్మకం. ఆతరువాత నీ ఇష్టం!" వాపసు వచ్చి ఆలయ ప్రాంగణంలో కుండల్లో పెట్టిన నీరు త్రాగి అక్కడే పడుకొన్నారు. మధ్యరాత్రి అయ్యింది. ఒక వ్యక్తి వచ్చాడు. ఆయన బ్రాహ్మణ రూపంలో వున్నాడు. బంధు మహంతి భార్య కళ్ళు మూస్కొన్నది కానీ నిద్రపట్టలేదు. చిన్నగా చప్పుడైతే లేచి



కూర్చొంది. ఆ బ్రాహ్మణుడు ఒక పెద్ద పళ్ళెంలో కమ్మని పదార్థాలను ఆమె ముందు పెట్టాడు. ఆమె భావోద్వేగంతో పళ్ళెం అందుకొన్నది. ఆయన వెళ్ళిపోయాడు. ఆమె బంధును, పిల్లల్ని నిద్రలేపి 'ఒక బ్రాహ్మణుడు వచ్చి ఇది ఇచ్చిపోయాడు' అని చెప్పింది. బంధు అన్నాడు 'నేను చెప్పాను కదా, నా స్నేహితుడు చాలా మంచివాడు అని. అతనే పంపివుంటాడు' ఆ రాత్రి జగన్నాథుడే స్వయంగా అందించిన ఆహారాన్ని ఆ పేద భక్త కుటుంబం సంతోషంగా తిని, ఆ పళ్ళాన్ని కడిగి గుడ్డ సంచిలో పెట్టి నిద్ర పోయారు.

**క ృష్ణ లీల-2 రేపటి సంచికలో....**

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# ఇళ్ల నిర్మాణ ప్రగతి సాధించాలి..

## ప్రగతి కనబరచకపోతే ఉపేక్షించం.. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



**ఏలూరుచీఫ్ బ్యూరో,జూన్,3: పల్లె వెలుగు** జిల్లాలో ఇళ్ల ప్రగతికి నిర్ధేశించిన లక్ష్యాలను సాధించే దిశగా గ ృహనిర్మాణ శాఖ అధికారులు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నుండి నిర్వహించిన టెలికానారేన్స్ లో ఇళ్ల నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్ధేశించిన లక్ష్యాలను సాధించకపోతే ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. రానున్న 10 రోజుల్లో ఇళ్ల నిర్మాణాల ప్రగతి కనబడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి మ ృతి చెందిన లబ్దిదారుల కుటుంబాల్లో లీగల్ హైర్ కలిగి ఇళ్లు నిర్మించుకోవడానికి సుముఖత తెలిపేవారు, సుముఖత లేనివారు సమగ్ర వివరాలను రేపటికల్లా అందజేయాలని ఆదేశించారు. ప్రగతి తక్కువగా ఉన్న మండలాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని హౌసింగ్ పిడి ని కలెక్టర్ ఆదేశించారు. ఫేజ్-3 ఇళ్ల నిర్మాణాల కాంట్రాక్టర్లతో హౌసింగ్ ఎఈ, డిఈ లతో కలిసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టి నూరుశాతం పూర్తిచేయడంపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పిడి డి. సత్యనారాయణ, జిల్లాలోని పలువురు డిఈలు, ఏఈలు, హాజరయ్యారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ





**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 03(పల్లె వెలుగు** లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (03.06.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రక ృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమ ృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. 69 తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామ ృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువరో?దకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వ ృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# కాలసర్ప దోష నివారణక్రియ

**మంత్రాలయం జూన్03 (పల్లె వెలుగు ప్రతినిధి)** కాలసర్పదోషం కేశ్వర్ లాంటి ఆలయాలలో పూజ చేయించాలి. బయటకు వెళ్లి పూజ చేయించుకోలేని వారికోసం గ ృహంలో చేయగలిగే కొన్ని పరిహారాలు ఉన్నాయి. వాటిని పాటిస్తే ఈదోషం తగ్గుతుంది. ఇంట్లో మనసాదేవి పూజ రోజు చేస్తూ ఉంటే ఈ దోషప్రభావం తగ్గుతుంది. రోజు మనసాదేవి మంత్రం గానీ లేదామనసాదేవి ద్వాదశ నామ స్తోత్రం గానీ పఠించాలి. సుబ్రహ్మణ్య ఆరాధన వల్ల కాలసర్పదోషం తగ్గుతుంది. సుబ్రమణ్య మంత్రం జపం గానీ, సహస్ర నామస్తోత్రం అనుష్టించాలి. గ ృహంలో రోజు దత్తాత్రేయ, చండి, సుబ్రమణ్య, గణపతి, నరసింహ మంత్రజపం లేదా స్తోత్రాలు పారాయణం చేస్తూవుంటే ఈ దోషం తగ్గుతుంది. చండి సప్తశతి పారాయణం, సర్పసూక్త పారాయణం ఇంట్లో చేస్తూ ఉంటే కాలసర్ప బాధలు ఉండవు. రోజు సంధ్యా వందనమును ఆచరిస్తే గ్రహబాధలుండవు శ్రీవాల్మీకి రామాయణం యుద్ధకాండలో ఉన్న నాగపాశ విమోచన సర్గను రోజు పారాయణం చేస్తే కాలసర్ప దోషం తగ్గుతుంది. రోజు గరుడ స్తోత్రమును పఠించినా ఈదోషంతగ్గుతుంది. సర్పసూక్తంతో శివాలయంలో అభిషేకం చేస్తే నాగదోష బాధలుండవు.

# పుల్లలు, చెంబులు టెంకాయలతో నీటి జాడలుకనుక్కోవచ్చా?

**మంత్రాలయం జూన్03 (పల్లె వెలుగు ప్రతినిధి)** భూమిలో నీటిజాడలు పుల్లలతో, టెంకాయలతో, చెంబులతో చూపినవే ఎక్కువ. వాటిని కొట్టి పడేస్తుంది. ఇంకో వింత జరిగింది చదవండి. మాకు దగ్గరగా ఉన్న కరా?టక ప్రాంతంలోని ఒక రైతు బోరు బావులకోసం చాలా ఖర్చు చేశాడు. ఉన్నదంతా వాటికే ఖర్చు పెట్టి. చివరికి తన ఇంటి గ ృహిణుల బంగారం కూడా తాకట్టు పెట్టి కొన్ని లక్షల డబ్బు ఖర్చు చేశాడు. నీరు పడితే నిజంగానే బంగారం పండేభూమి అది. ఆనమ్మకం ఆయన్ని బోర్లు వేయించేలా చేసింది. ఇక చివరి ప్రయత్నంగా ఒకసారి ప్రయత్నిస్తే అది కూడా వ ృథా అయింది. ఇక ఎక్కడ పాయింట్ ఉందని చూపించాలో తెలియక! మానసిక ఆవేదనతో తన కాలిచెప్పు తీసి దూరంగా విసిరాడు, అది ఎక్కడ పడితే అక్కడ బోరు వేయమని చెప్పాడు. ఆశ్చర్యకరంగా మంచి నీటి జాడలభించింది. చాలాత్వరగా అప్పులు తీర్చుకున్నారు. ఇప్పటికీ ఆపొలంలో ఇటుకల తయారీ జరుగుతోంది. పెంకు షెడ్ల కింద అచ్చు ఇటుకలను కాల్చడం. మిగిలిన భూమిలో కూరగాయలు పండించడం జరుగుతోంది. మరి ఇప్పుడు పొలంలో నీటి జాడ కోసం అందరూ చెప్పు తీసుకుని విసరాలా?. ప్రతీది నమ్మకం, ఆశ అనే ప్రయత్న పూర్వకంగా లభిస్తుంది అనడానికి ఇదొక ఉదాహరణ.

# వైకాపా నాయకులారా మీరు వేసిన అక్రమ కలెక్షన్లు కనపడలేదా

## టిడిపి నాయకులు



**నందవరం పల్లె వెలుగు జూన్ 3** గత 5ఏళ్ల వైకాపా పాలనలో మీ వైకాపా నాయకులు ఎంతమందికి అక్రమ కలెక్షన్లు ఇచ్చారో మీకు కనపడడం లేదా అని టిడిపి క్లస్టర్ ఇన్ చార్జులు కాశీం వలి, ధర్మపురం గోపాల్ అన్నారు. బుధవారం వారు నాగలదీన్నె ఎత్తిపోతల పథకం సందర్శించి, మాట్లాడుతూ కొన్ని పత్రికలలో అక్రమ కనెక్షన్లు వేసుకున్నారని రాయడం జరిగిందని, అయితే తమ పార్టీ నాయకులు ఎక్కడ అక్రమ కనెక్షన్లు ఇవ్వలేదని, కొంతమంది రైతులు స్వతహాగా పైపులను వేసుకోవడం జరిగిందన్నారు. నాగలదిన్నె ఎత్తిపోతల పథకముకు వేసిన కనెక్షనన్లు పూర్తిగా తొలగించడం జరిగిందని, అది తెలుసుకోకుండా వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే, టిడిపి నాయకులు పై అసత్య ఆరోపణ చేయడం సిగ్గుచేటు అన్నారు. మీ హయాంలో ఇష్టానుసారంగా వైకాపు నాయకులు 70 ఎకరాలకు అక్రమంగా కలెక్షన్లు ఇచ్చారని, వాటికి సంబంధించిన ప్రతి సమాచారం మా దగ్గర ఉందన్నారు. రైతుల పక్షాన్ని నిలిచే మా ఎమ్మెల్యే ఎప్పుడు రైతులకు అన్యాయం చేయారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకుంటే మంచిదని, లేదంటే మీరు ఇచ్చిన అక్రమ కలెక్షన్లపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న, బ్రహ్మానంద రెడ్డి, సుధీర్, అది శేషు, సత్య రెడ్డి, సామెల్, కిషోర్, జనసేన మండలాధ్యక్షుడు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# తెనాలిలో వైఎస్ జగన్ పర్యటనపై నిరసనలు

**గుంటూరు:** గుంటూరు జిల్లా తెనాలిలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి (%ూ జీఝస్త్రఝఅఎశీష్ఝఅ =వ.ఎ.ఎవ%) ఇవాళ(మంగళవారం) పర్యటిస్తున్నారు. జగన్ పర్యటన కోసం స్థానిక కేడర్ అన్ని ఏర్పాట్లు చేసింది. అయితే జగన్‌కు మాత్రం నిరసనల రూపంలో ఊహించని షాక్ తగిలింది. జగన్ పర్యటనను వ్యతిరేకిస్తూ దళిత, ప్రజాసంఘాలు రాస్తారోకో నిర్వహించాయి. తెనాలి మార్కెట్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి ఆందోళన చేపట్టారు. వైసీపీ హయాంలో హత్యకు గురైన నూతక్కి కిరణ్‌ను జగన్ పరామర్శించలేదని... రౌడీషీటర్లకు మద్దతుగా నిలవడం దారుణమంటూ దళిత, ప్రజాసంఘాలు నినాదాలు చేశాయి. తెనాలిలో జగన్‌కు నిరసనల సెగ తగలడంతో వైసీపీ నేతలు డైలామాలో పడ్డారు. అలాగే ఐతానగర్ సెంటర్‌లో జగన్‌ను ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. జగన్ గో బ్యాక్ అంటూ ఆందోళనకారులు నినాదాలు చేశారు. తెనాలిలో ఎర్ర బడి వద్ద జగన్ కాన్వాయ్‌ను ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నేతలు అడ్డుకున్నారు. దళితులపై ఇప్పుడు ప్రేమ పుట్టుకొచ్చిందా అంటూ నిరసన వ్యక్తం చేశారు. హత్యలు చేసిన వారిని, రౌడీషీట్లు ఉన్నవారిని, పోలీసులను కొట్టిన వారిని జగన్మోహన్‌రెడ్డి ఎలా పరామర్శిస్తారని ఎమ్మార్పీఎస్ నేతలు నిలదీశారు. నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన తెలిపారు. అయితే రోడ్డు మీదకు వస్తున్న దళిత సంఘాలను పోలీసులు అడ్డుకున్నారు. తెనాలిలో భారీగా పోలీసులు మోహరించారు. దీంతో తెనాలిలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.

# ఆస్తి కోసం తల్లి, చెల్లికి జగన్ వెన్నుపోటు పొడిచాడు: గండి బాబ్జి



**విశాఖపట్నం:** వైసీపీకి వెన్నుపోటు దినం నిర్వహించే నైతిక హక్కు లేదని.. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డినే (%ూ జీఝస్త్రఝఅఎశీష్ఝఅ =వ.ఎ.ఎవ%) పెద్ద వెన్నుపోటు దారుడని ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, విశాఖపట్నం జిల్లా టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి (%+ఘఅ.ఎఅ దీఘఎఱఅ%) సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. ఇవాళ(మంగళవారం) విశాఖపట్నంలో గండి బాబ్జి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో గండి బాబ్జి మాట్లాడారు. శివ కుమార్‌కి వెన్నుపోటు పొడిచి ఆ పార్టీని జగన్ తీసుకున్నారని మండిపడ్డారు గండి బాబ్జి. వివేకా(బాబాయ్)హత్యకి గొడ్డలి పోటు పొడిచి...ఇప్పుడు వెన్నుపోటు దినం, పోటు దినం నిర్వహించడం విడ్డూరంగా ఉందని గండి బాబ్జి విమర్శించారు. సొంత చెల్లికి, తల్లికి వెన్నుపోటు పొడిచింది జగనే అని ఆరోపించారు. వైసీపీ హయాంలో ఏపీ సర్వనాశనం అయిందని చెప్పారు. పెన్షన్ రూ. 4 వేలు చేసింది కూటమి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో రూ. 1000 పెన్షన్ పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని ప్రకటించారు. జగన్ హయాంలో అమరావతిని సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. మూడు రాజధానులని చెప్పి ప్రజలను మభ్యపెట్టారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్, ఉచిత గ్యాస్ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే 70 శాతం హామీలు అమలు చేశామని గండి బాబ్జి పేర్కొన్నారు.

**గొడ్డలి పోటును పేటెంట్‌గా తీసుకుంది జగనే: రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి** వైఎస్ కుటుంబం వెన్నుపోటును, గొడ్డలి పోటును పేటెంట్‌గా తీసుకుందని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ(మంగళవారం) అమరావతిలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. గతంలో రాజారెడ్డి.. గనుల్లో ఉపాధి కల్పించిన వెంకట నర్సయ్యను వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. రాజశేఖర్ రెడ్డి పీవీ నరసింహారావును వెన్నుపోటు పొడవలేదా అని ప్రశ్నించారు. జగన్ తన కన్నతల్లి, సొంత చెల్లికి ఆస్తి కోసం వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. వివేకాహత్య కేసు నిందితులతో అంటకాగుతూ మరో చెల్లి సునీతకు వెన్నుపోటు పొడవలేదా అని ప్రశ్నలవర్షం కురిపించారు. ఐదేళ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు సైతం జగన్ వెన్నుపోటు పొడిచాడని రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.

# దేశభక్తి ఉప్పొంగేలా ఐపీఎల్ ముగింపు వేడుకలు...

ఐపీఎల్ 2025 సీజన్ ఉత్కంఠభరితమైన చివరి ఘట్టానికి చేరుకుంది. మరికొద్ది సేపట్లో ఈ లీగ్‌కు నూతన విజేత ఎవరో తేలిపోనుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), పంజాబ్ జట్ల మధ్య జరగనున్న ఈ టైటిల్ సమరానికి ముందు ముగింపు వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా భారత సాయుధ బలగాల వీరత్వానికి, వారి సేవలకు అంకితం చేయడం విశేషం. ఈ వేడుకల్లో భాగంగా, జాతీయ పురస్కార గ్రహీత, సుప్రసిద్ధ గాయకుడు, సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్ భారత సాయుధ బలగాలకు నివాళి అర్పిస్తూ అదుతేమైన సంగీత ప్రదర్శన ఇచ్చారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో తన గానాలాపన ప్రారంభించే ముందు, ఆయన 'ఆపరేషన్ సిందూర్' ను గుర్తుచేసుకున్నారు. అనంతరం 'ఏ వతన్', 'లెహ్రా దో', 'కంధో సే మిల్తే హై కదమ్' వంటి ఉత్తేజభరితమైన దేశభక్తి గీతాలను ఆలపించి, స్టేడియం ప్రాంగణాన్ని దేశభక్తి వాతావరణంతో ఉప్పొంగించారు.

# హైదరాబాద్‌లో మహిళా నిరసనకారుల అరెస్టుకు కొత్త 'స్విఫ్ట్' టీం!

**మహిళా ఆందోళనకారుల అరెస్టుకు హైదరాబాద్‌లో ప్రత్యేక 'స్విఫ్ట్' బృందం**

**35 మంది మహిళా కానిస్టేబుళ్లతో ఈ విమెన్ యాక్షన్ టీం ఏర్పాటు**

**ఆత్మరక్షణలో వీరికి ప్రత్యేక శిక్షణ**



హైదరాబాద్ నగరంలో తరచూ జరిగే ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాల్లో మహిళా ఆందోళనకారులను అదుపులోకి తీసుకోవడం పోలీసులకు సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో, మహిళా నిరసనకారులను సమర్థవంతంగా అరెస్టు చేసేందుకు ప్రత్యేకంగా 35 మంది మహిళా కానిస్టేబుళ్లతో కూడిన ఒక బ ృందాన్ని ఏర్పాటు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. నగరంలో ప్రతిరోజూ జరిగే అనేక నిరసన కార్యక్రమాల్లో మహిళా ఆందోళనకారులను నియంత్రించడం కష్టతరంగా మారుతోందని పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు, కొత్తగా నియమితులైన 35 మంది మహిళా కానిస్టేబుళ్లతో హైదరాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఒక ప్రత్యేక బ ృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బ ృందానికి 'స్విఫ్ట్ విమెన్ యాక్షన్ టీం' (%ూాౌా%) అని అధికారికంగా పేరు పెట్టారు. ఈ మహిళా కానిస్టేబుళ్లకు ఆత్మరక్షణ పద్ధతులు, క్రావ్ మగాతో పాటు, మొండిగా ప్రవర్తించే మహిళా ఆందోళనకారులను చాకచక్యంగా వేరుచేసి, తరలించే విధానాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు కమిషనర్ తెలిపారు. త్వరలోనే మరికొంత మంది సిబ్బందిని నియమించి, ఈ బ ృందాన్ని మొత్తం 42 మంది సభ్యులతో రెండు ప్లాటూన్‌లుగా విస్తరించనున్నట్లు ఆయన వివరించారు. ఈ స్విఫ్ట్ విమెన్ యాక్షన్ టీంను తీర్చిదిద్దిన అధికారులు, సభ్యులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.

# 'వచ్చే మార్చి నాటికి రూ.500 నోట్లు రద్దు' ప్రచారంపై స్పందించిన కేంద్రం

ప్రస్తుతం దేశవ్యాప్తంగా చలామణిలో ఉన్న రూ.500 విలువైన కరెన్సీ నోట్లను వచ్చే ఏడాది మార్చి నెల నాటికి దశలవారీగా రద్దు చేయనున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో, ముఖ్యంగా ఓ యూట్యూబ్ ఛానల్‌లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రెస్ ఇనార్మేషన్ బ్యూరో (పీఐబీ)కు చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగం ఓ ప్రకటన విడుదల చేసింది. వివరాల్లోకి వెళితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రూ.500 నోట్ల చలామణిని 2026 మార్చి నాటికి పూర్తిగా నిలిపివేయనుందంటూ ఓ యూట్యూబ్ ఛానల్ వీడియో ద్వారా విస్త ృతంగా ప్రచారం జరుగుతోంది. ఈ వార్త ప్రజల్లో కొంత ఆందోళనకు దారితీయడంతో, కేంద్ర ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం దీనిపై ద ృష్టి సారించింది. సదరు ప్రచారం పూర్తిగా నిరాధారమైనదని, ఇందులో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పింది. ఈ నకిలీ ప్రచారంపై ప్రజలను అప్రమత్తం చేస్తూ పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం తమ అధికారిక 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. "ఆర్‌బీఐ అలాంటి ప్రకటన ఏదీ చేయలేదు. రూ.500 నోట్లు నిలుపుదల కావు. అవి చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయి" అని ఆ ప్రకటనలో స్పష్టంగా పేర్కొంది. ఇలాంటి నిరాధారమైన, తప్పుదోవ పట్టించే వార్తలను ప్రజలు నమ్మవద్దని కేంద్రం విజ్ఞప్తి చేసింది.

# ఇనుగుర్తిలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ.





## ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ సలహాదారు వేం. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని అందజేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.

**కేసముద్రం, జూన్ 03(పల్లె వెలుగు ):** భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరి వాడని, అంబేద్కర్ ఆశయాల మేరకు ప్రజా పాలన కొనసాగుతుందని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం, ఇనుగుర్తి మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ ఇనుగుర్తి దాని పరిసర గ్రామాలకు చెందిన వేలాదిమంది హర్షధ్వానాలు, జైభీమ్ నినాదాల మధ్య ఎంపీ రవిచంద్ర సహోదరుడు వద్దిరాజు కిషన్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, లోకసభ సభ్యులు బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీనాయక్, డాక్టర్ రాంచంద్రనాయక్, బీఆర్ఎస్ నాయకులు, ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరలతో కలిసి అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నాయకులు రాజకీయాలకు అతీతంగా గ్రామాభివ ృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలను పరిమితం చేసి, ఆ తర్వాత గ్రామాల సర్వతోముఖాభివ ృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి అభివ ృద్ధి చేస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మహనీయులు అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు మాత్రమే కాదని, దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అందరివారని స్పష్టం చేశారు. అంబేద్కర్ లేని రాజ్యాంగాన్ని మనం ఊహించలేమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని, అభ్యున్నతిని ఆకాంక్షించిన గొప్ప సామాజిక విప్లవకారులని కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్స్ అమలవుతున్నాయని ఎంపీ రవిచంద్ర వివరించారు. దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి కోట్లాది మంది జీవితాలలో వెలుగులు ప్రసరింపజేసిన మహనీయుని విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఆనందదాయకమన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను రెండు మార్లు పెద్దల సభ రాజ్యసభకు పంపారని, ఆయనను ఒప్పించి ఇనుగుర్తికి మండల కేంద్రాన్ని తీసుకొచ్చానని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా అభివ ృద్ధికి విశేష క ృషి సల్పుతున్నారని, కొత్తగా ఏర్పాటైన ఇనుగుర్తిపై కూడా ప్రత్యేక ద ృష్టి సారించాలని కోరారు. మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు బాల్యంలో ఇనుగుర్తిలోనే చదువుకున్నారని, 1921లో మొట్టమొదటి తెలుగు పత్రిక కూడా ఇక్కడ నుంచే వచ్చిందని, ఇనుగుర్తి గ్రామం వాలీబాల్ ఆటకు పేరుగాంచిన విషయం అందరికి తెలిసిందేనని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. ఇంతటి చరిత్ర ఉన్న, ప్రాధాన్యత కలిగిన ఇనుగుర్తిని రాజకీయాలకు అతీతంగా మరింత అభివ ృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుదామన్నారు. పెట్రోలియం, సహజ వాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యుడిగా వివిధ చమురు సంస్థల నుంచి నిధులు తీసుకువచ్చి ఇనుగుర్తి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు అధునాతన భవనాలను నిర్మించే ప్రయత్నాలు చేస్తుంటే జిల్లా కలెక్టర్ సహకరించడం లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. ఇందుకు సంపూర? సహకారం అందించాలంటూ కలెక్టర్ కు తగు ఆదేశాలివ్వాల్సిందిగా నరేందర్ రెడ్డిని ఎంపీ రవిచంద్ర



కోరారు. అదేవిధంగా తహశీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఇండోర్ స్టేడియం నిర్మాణాలకు, జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు చేయూతనివ్వాల్సిందిగా నరేందర్ రెడ్డికి ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేశారు. ఇనుగుర్తిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు తాను ప్రయత్నం చేశానని, ఇందుకోసం అవసరమైన ఐదెకరాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఎంపీ రవిచంద్ర పునరుదొటించారు. ఈ చుట్టుప్రక్కల గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు తప్పకుండా సహకరిస్తానని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు. ఈ సందరరేగా అతిథులను ఎంపీ రవిచంద్ర శాలువాలతో సత్కరించారు. ఎంపీ రవిచంద్ర కోరిన విధంగా ఇనుగుర్తి మండలాభివ ృద్ధికి చేయితనిస్తామని, మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివ ృద్ధి సమీక్షలో జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంటా సంజీవరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మర్రి రంగారావు, మాల మహానాడు అధ్యక్షుడు లింగాల రవికుమార్, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ రాంమూర్తి, పిల్లి సుధాకర్, సావిత్రమ్మ , సునీత, నాగరాజు, ఎల్లయ్య, వెంకన్న, బాబూరావు తదితరులు పాల్గొన్నారు. ఇనుగుర్తిలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు ఎంపీ వద్దిరాజు సోదరులు కిషన్, దేవేందర్, వెంకటేశ్వర్లతో కలిసి చేయూతనందించారు.





## ఘనంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు

**కేసముద్రం, జూన్ 03(పల్లె వెలుగు :** తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు, బిఆర్ఎస్ ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్ రావు జన్మదిన సందరరేగా మంగళవారం కేసముద్రం మండలం కేంద్రంలో హరీష్ రావు వీర అభిమాని కాసు సాయి యాదవ్ ఆధ్వర్యంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా కేసముద్రం మండల మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాద్ రెడ్డి హాజరై కేకు కట్ చేసి మండల పార్టీ తరపున హరీష్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కముటం శ్రీను, గుగులోతు వీరు నాయక్, సట్ల వెంకన్న, మోడం రవీందర్ గౌడ్, ఎన్నమాల ప్రభాకర్, కొమ్ము రాహుల్, బుర్ర కుమార్, ఏర్పుల కుమార్ స్వామి యాదవ్, దండు శ్రీను తరాల విజయ్, గంగాధర్ నరేష్, ప్రశాంత్, భాస్కర్, శ్రీకాంత్, నాగరాజు, రాజు, సాగర్, నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయుల నాటి గుడిని సందర్శించిన భద్రకాళి గుడి అర్చకులు.

### వేం ఆదేశాలతో గుడిని సందర్శించిన భద్రకాళి అర్చకులు శేషు




**కేసముద్రం, జూన్ 03 పల్లె వెలుగు**

కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో కాకతీయల నాటి కాలంలో నిర్మించిన గుడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి స్వగ్రామమైన అర్పణపల్లి గ్రామ రామాలయంకు కోటి యాభై లక్షల రూపాయలతో గుడిని నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఈ గుడి నిర్మాణ ప్రతిష్ట కోసం వరంగల్ భద్రకాళి గుడి అర్చకులు శేషు అర్పణపల్లి గ్రామంలో కాకతీయుల కాలం నాటి రామాయలమును సందర్శించి నూతన గుడి నిర్మాణానికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ చైర్మన్ చీర రామక ృష?, మాజీ ఎంపీటీసీ దశ్రు నాయక్, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, ఉపసర్పంచ్ చీర వీరస్వామి, గుడి నిర్మాణ నిర్వహణ కమిటీ సతీష్, మొగిలి, యాదమ్మ, కమిటీ సభ్యులు కారోబార్ రమేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి. ఏటూరునాగారం మండల అధ్యక్షులగా జాడి రాజేష్

### నియమించిన రాష్ట అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 3** ఏటూరునాగారం (ములుగు జిల్లా): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఏటూరునాగారం మండల అధ్యక్షులుగా మండలంలోని శంకర్రాజుపల్లి గ్రామానికి చెందిన జాడి రాజేష్ ను నియమించారని జిల్లా నాయకులు గంపల శివకుమార్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ఈ మేరకు నియామక పత్రం అందించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర, జిల్లా కమిటీల అదేశాల మేరకు పని చేయాలని ఆయన సూచించారు. ఈ సందరరేగా ఎన్ హెచ్ ఆర్ సి. ఏటూరునాగారం మండల అధ్యక్షులుగా నియమితులైన జాడి రాజేష్ మాట్లాడుతూ మండల కమిటీతో పాటు అన్ని గ్రామ కమిటీలను పూర్తి చేస్తానని, సమస్యల పరిష్కారంలో పేద ప్రజల పక్షాన క ృషి చేస్తానని స్పష్టం చేశారు. తనకు ఈ పదవి రావడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్, జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జిల్లా నాయకులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, గాదె శ్రీనివాసచారి, గంపల శివకుమార్ తదితరులకు ఆయన క ృతజ్ఞతలు తెలిపారు.

## అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణ

### 25 సార్లు రక్తదానం చేసిన సీనియర్ జర్నలిస్ట్ గంపల శివ కుమార్



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 3 :** గత కొన్ని ఏండ్లు గా 25 సార్లు రక్తదానం చేస్తూ అందరి మన్నలు పొందుతూ, ఆపద సమయంలో ఎవరికి అయిన అత్య అవసరంగా రక్తం అవసరం పడితే నేను ఉన్నానంటూ ముందుకు వచ్చి రక్త దనం చేస్తూ, ప్రాణాదత గా నిలుస్తూన్న మన ఏటూరు నాగారం ముద్దు బిడ్డ, ఉన్నత విద్యావంతుడు, సామాజిక కార్యకర్త, సీనియర్ పాత్రికేయులు, గంపల శివకుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. క ృతజ్ఞతలు తెలియజేస్తూన్నాం. అత్య అవసరంగా %దీ% పాజిటివ్ రక్తం అవసరం ఉంది అంటూ మిత్రులు సమాచారం తెలుపడం తో, వరంగల్ ఆసుపత్రికి వెళ్లి రక్తం దనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంపల శివ గారు మాట్లాడుతూ, రక్తదానం (బ్లడ్ డొనేషన్) చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి అని, ఇవి శారీరక, మానసిక, సమాజం పరంగా లభించే లాభాలను కలిగి ఉంటాయి అని, ముఖ్యంగా

**ఆరోగ్య పరంగా ఉపయోగాలు** హ ృదయ ఆరోగ్యం మెరుగవుతుందిరక్తంలో ఐరన్ స్థాయిలు సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి

**క్యాన్సర్ ముప్పు తగ్గే అవకాశం** అధిక ఐరన్ స్థాయిలు కొన్ని క్యాన్సర్ రకాల ముప్పును పెంచతాయి. రక్తదానం ద్వారా ఇవి తగ్గుతాయి

**కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి** రక్తదానం చేసిన తరువాత, శరీరం కొత్త రక్త కణాలను తయారుచేస్తుంది. ఇది శరీరాన్ని శక్తివంతంగా ఉంచుతుంది

**క్యాలొరీలు తగ్గడం** ఒక్కసారి రక్తదానం చేస్తే సుమారు 650–700 క్యాలొరీలు ఖర్చవుతాయి

**మానసిక ఉపయోగాలు**

**సంత ృప్తి భావన** మన రక్తం ద్వారా ఎవరి ప్రాణాలు దక్కితే, మనకు ఒక మంచి పనిచేసిన భావన కలుగుతుంది సహాయ భావన పెరుగుతుంది సమాజాన్ని ఏదో విధంగా మేలు చేస్తున్నామన్న భావన మానసిక స్థైర్యాన్ని ఇస్తుంది సమాజానికి ఉపయోగాలు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్ష రక్తం అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీలు, యాక్సిడెంట్ బాధితులు, శస్త్రచికిత్స పొందేవాళ్లు మొదలైన వారికి ఎంతో అవసర రక్త భద్రత పెరుగుతుంది నిరంతర రక్తదాతల వల్ల రక్త బ్యాంకుల్లో అందుబాటులో రక్తం ఉంటుం ఆపద సమయంలో అందరికీ ఉపయోగపడే సహాయ రక్తదానం చేయడం అనేది ఒక మహత్తరమైన పని. ఇది మన ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా, ప్రాణాలను రక్షించే గొప్ప అవకాశం ఉంది అని ప్రతి ఒక్కరూ రక్తదానం చెయ్యాలని అన్నారు.

## బీఆర్ఎస్‌కు షాక్.. మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు

**మహబూబాబాద్:పల్లె వెలుగు** డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత రెడ్యానాయక్‌పై పోలీసులు ఇవాళ(మంగళవారం) కేసు నమోదు చేశారు. రెడ్యానాయక్‌తో సహా 17 మందిపై కేసులు పెట్టారు. నిన్న(సోమవారం) డోర్నకల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఘర్షణకు దిగారు. ఈ ఘటనలోనే పోలీసులు బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే కారణంతో డోర్నకల్ పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా సోమవారం నాడు డోర్నకల్ పట్టణంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ర్యాలీ నిర్వహించారు. దీంతో డోర్నకల్‌లో ఉద్రిక్త వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. అయితే రెండు పార్టీల్లోని నేతలనూ నియంత్రించేందుకు పోలీసులు ఇబ్బంది పడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల ఘర్షణతో డోర్నకల్ నియోజకవర్గం మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. పోలీసుల సూచనలు అతిక్రమించడంతో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైందని డోర్నకల్ పోలీసులు తెలిపారు. విచారణ అనంతరం మరికొంతమందిపై కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. పోలీసు కేసులతో డోర్నకల్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ప్రతిఒక్కరిని గుర్తుపెట్టుకుంటానని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన తర్వాత అందరి సంగతి తెలుస్తానని రెడ్యానాయక్ కాంగ్రెస్ నేతలను హెచ్చరించారు. రాజకీయ కక్షల్లో భాగంగానే తమ పార్టీ నేతలపై పోలీసులు కేసు పెట్టారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. తమ నేతలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. అయితే ఇలాంటి పరిణామాలు ఇంకా కొనసాగితే డోర్నకల్ రాజకీయాలు మరింత సంక్లిష్టంగా మారే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi,
Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501
EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499